# వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరులో జాప్యం చేస్తే చర్యలు



- దరఖాస్తు చేసుకున్న రైతులకు కనెక్షన్లు ఇవ్వాలి
- అధికారుల సమీక్షలో మంత్రి జూపల్లి కృష్ణారావు





జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్

నాగర్‌కర్నూల్ వనపర్తి

జోగులాంబ నారాయణపేట

గురువారం 19 జూన్ 2025 పేజీలు : 12


# పొంచివున్న ప్రమాదం!

## వ్యాధుల ముప్పు.. అప్రమత్తతే మందు.. అర్బన్ ఏరియాలోనే అధిక కేసులు నమోదు



- ఇప్పటికే జిల్లాలో మొదలైన వర్షాలు
- దోమలు వృద్ధితో సీజనల్ వ్యాధుల ముప్పు
- నివారణకు కార్యాచరణ ప్రకటించిన ఆరోగ్య శాఖ

పాలమూరు

జిల్లావ్యాప్తంగా కొద్దిరోజుల నుంచి వర్షాలు కురుస్తున్నాయి. వాతావరణంలో మార్పుల కారణంగా వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. పారిశుద్ధ్య లోపం, తినే ఆహారం కారణంగా ఇవి దరిచేరుతాయి. వర్షాలతో పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. దీనికితోడు వాతావరణంలో అనూహ్య మార్పులు ప్రజారోగ్యాన్ని ప్రభావితం చేస్తున్నాయి. ఫలితంగా జిల్లావ్యాప్తంగా జ్వరాల దరువు మొదలైంది. వారం రోజులుగా ఆస్పత్రుల్లో పరిస్థితులను పరిశీలిస్తే.. సాధారణ రోజుల కంటే 10 శాతం అవుట్ పేషెంట్ (ఓపీ)లు పెరిగారు. వీరిలో 70 శాతం జ్వరపీడితులే ఉండటం పరిస్థితికి అద్దం పడుతోంది. ఈ ఏడాది నైరుతి రుతు పవనాలు ముందుగానే రావడంతో ఇప్పటికే వర్షాలు మొదలయ్యాయి. సీజనల్ వ్యాధులకు.. దోమల దండయాత్రకు వానాకాలం అనుకూలం. -


మిగతా2లో



# బోగస్ ధృవపత్రాలతో ఆసుపత్రులు నడిపితే క్రిమినల్ కేసులు




- ప్రైవేట్ ఆసుపత్రులపై కట్టుదిట్టమైన తనిఖీలు
- అనుమతుల్లేని స్కానింగ్ కేంద్రాలపై చర్యలు చేపట్టాలి
- ఆసుపత్రుల నిర్వహణపై సమగ్ర తనిఖీలు చేస్తా
- వైద్య సేవల్లో పారదర్శకత,నిబంధనలు తప్పనిసరి,
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్


2


# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం



- అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

# బోగస్ ధృవపత్రాలతో ఆసుపత్రులు నడిపితే క్రిమినల్ కేసులు





## ప్రైవేట్ ఆసుపత్రులపై కట్టుదిట్టమైన తనిఖీలు
## అనుమతుల్లేని స్కానింగ్ కేంద్రాలపై చర్యలు చేపట్టాలి
## ఆసుపత్రుల నిర్వహణపై సమగ్ర తనిఖీలు చేస్తా
## వైద్య సేవల్లో పారదర్శకత,నిబంధనలు తప్పనిసరి,
## జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ :జూన్ 18ప్రజా జ్యోతి** ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రైవేట్ ఆసుపత్రులు అనుమతులు కలిగి ఉండటంతో పాటు రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. బుధవారం ఐకలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ భవనంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధ్యక్షతన వైద్యాధికారులు, ఆసుపత్రి పర్యవేక్షకులు,ప్రోగ్రామ్ అధికారులతో నూతన ప్రైవేట్ ఆసుపత్రుల అనుమతుల నిర్వహణపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన అనుమతుల కోసం వచ్చిన ప్రతిపాదనలో ప్రైవేట్ ఆసుపత్రులు సరైన అనుమతులు,ధృవపత్రాలు కలిగి ఉన్నాయా అని కలెక్టర్ డిఎం హెచ్ఓను అడిగి తెలుసుకున్నారు.నూతనంగా ప్రైవేట్ ఆసుపత్రుల అనుమతులకై వచ్చిన ప్రతిపాదనల వారీగా క్షేత్రస్థాయిలో పరిశీలన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.కొత్తగా మంజూరుపై వచ్చిన 21 ఆసుపత్రుల ధృవపత్రాలను పరిశీలించడం జరిగిందా అని ప్రశ్నించారు.జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పరంగా 72 ప్రైవేట్ ఆసుపత్రులకు ప్రభుత్వ అనుమతి కలిగి ఉన్నాయని,నూతన ఆసుపత్రుల అనుమతుల కోసం 21 ప్రతిపాదనలు వచ్చాయని, జిల్లా వైద్యాదికారి వివరించారు.1994 చట్టం ప్రకారం ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వహణలో ప్రభుత్వ నియమ,నిబంధనలు అనుసరించాలన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులు,డయాగ్నొస్టిక్స్ సెంటర్లు, స్కానింగ్ కేంద్రాల నిర్వహణలో పారదర్శకత ఉండాలని,అన్ని నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని,నూతనంగా అనుమతుల కోసం వచ్చిన ప్రతిపాదనల ఆధారంగా ప్రతి ఆసుపత్రి సరైన అనుమతులు,ధృవీకరణ పత్రాలతో కూడి ఉందో లేదో పాటించడం, ఆసుపత్రి నిర్వహణ సక్రమంగా ఉండేలా నిబంధనలను అనుసరించి తనిఖీలలో అనుమతి కాలపరిమితిని తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ప్రతి ఆసుపత్రి,డయాగ్నొస్టిక్స్,స్కానింగ్ కేంద్రాల్లో చికిత్సకు,వైద్య పరీక్షలకు విధించే రుసుమును ప్రదర్శించాలన్నారు.లింగనిర్ధారణ చేయబోమని బోర్డులు ఏర్పాటు చేయాలని,అర్హత కలిగిన వైద్యులు,సాంకేతిక నిపుణులను మాత్రమే నియమించుకోవాలని,కన్సల్టేషన్ వైద్యుడిని రప్పించి వైద్యం అందిస్తే అఫిడవిట్ దాఖలు చేయాలని,స్కానింగ్ కేంద్రాల్లో పనిచేయని యంత్రాలు ఉంటే నివేదిక ఇవ్వాలని,రోగికి సంబంధించి శస్త్రచికిత్స వివరాలు,కే షీట్లను, నివేదికలను మూడు సంవత్సరాల వరకు భద్రపర్చాలని,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నియమం నిబంధనల ప్రకారం విధిగా అమలు జరిగేలా అందుకు అనుగుణంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.వైద్యం అందించే వారికి తగిన విద్యార్హత ఉండాలని,బోగస్ ధ్రువపత్రాలతో కొనసాగితే క్రిమినల్ కేసులు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.శస్త్రచికిత్సలకు,క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం 1994,నిబంధ 1996 ను పకడ్బందీగా అమలు చేయాలన్నారు.జిల్లాలో కొనసాగుతున్న ప్రైవేటు ఆసుపత్రులను తనే స్వయంగా ఆకస్మిక తనిఖీలు చేపడతానని, ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ఉన్న 39 స్కానింగ్ కేంద్రాలు రిజిస్ట్రేషన్ అయ్యాయా లేదా వీటిలో ప్రతీ నెల అన్ని కేంద్రాలు తనిఖీలు చేపట్టాలని రిజిస్ట్రేషన్ లేకుండా స్కానింగ్ మిషన్ కలిగి ఉండడం నేరమని,రిజిస్ట్రేషన్ లేని స్కానింగ్ మిషన్ ఉన్న ఆసుపత్రులు ఏమైనా ఉంటే ఇలాంటి వాటిపై కేసులు నమోదు చేయాలని, నిబంధనలు పాటించకుండా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో ప్రైవేటు ఆసుపత్రుల అనుమతుల జిల్లా కమిటీ సభ్యులు అదనపు కలెక్టర్ దేవ సహాయం,అదనపు ఎస్పి రామేశ్వర్,డిఎంహెచ్ఓ స్వరాజ్యలక్ష్మి,ప్రైవేట్ ఆసుపత్రుల జిల్లా అధ్యక్షులు డాక్టర్.చెన్నయ్య, జిల్లా ఇమినైజేషన్ అధికారి డాక్టర్ రవికుమార్, జిల్లా శ్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిని రాజేశ్వరి, బాలిక విద్యాభివృద్ధి అధికారిని శోభారాణి, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ వెంకట దాస్,వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

## నీతి వ్యాఖ్యలు వల్లిస్తున్న కేటీఆర్..
## తిట్టుకుంటున్న ముసలివాళ్ళు
### ఫిషరీష్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమ్నార్

**హైదరాబాద్ :** నీతి వ్యాఖ్యలు వల్లిస్తున్న కేటీఆర్ ను చూసి భార్య భర్తల ఫోన్లు ఎలా వింటాడని కేటీఆర్ ను 65 ఏండ్ల ముసలివాళ్ళు తిడుతున్నారని ఫిషరీష్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ విమర్శించారు. బుదవారం గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ తెలంగాణ ప్రజల పరువు బజారున పడేసినందుకు కల్వకుంట్ల కుటుం బానికి నోటీసులు ఇవ్వాలని డిమాండ్ చేవ్సారు.కేటీఆర్ నోరు తెరిస్తే అబద్ధమే మాట్లాడుతా డని,బీఆర్ఎస్ పార్టీ అనేది గతంరేవంత్ రెడ్డి అరగంట బీఆర్ఎస్ గురించి ఆలోచిస్తే ఆ పార్టీలో నలుగురు తప్పా ఎవరూ ఉండరన్నారు.కేటీఆర్ కి ఇంగ్లీష్ ఫుల్... సబ్జెక్టు నిల్ కల్వకుంట్ల కుటుంబం రేవంత్ పేరును కోటి సార్లు పలికి ఉంటారు కల్వకుంట్ల కుటుంబం కల్వ కుట్రల కుటుంబం కేటీఆర్ చీప్గా చిల్లరగా మాట్లాడుతాని ఎద్దేవా చేసారు.

## నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని
## అందిపుచ్చుకొని ఎదగాలి

**జగిత్యాల :** విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుపుచ్చుకొని జీవితంలో ఉన్నత స్థానం సాధించాలని ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలక్, ఐఎంఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాసరెడ్డి అన్నారు. వాల్మీకి ఆవాసం సేవా భారతి ద్వారా నిర్వహిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో రెండవ బ్యాచ్ శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యశస్వి ఎంటర్ప్రైజెస్ అధినేత కోటగిరి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ రంగు గోపాల్ హాజరుకాగా ప్రధాన వక్తగా డాక్టర్ ఆకుతోట శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ సేవా విభాగం సేవా భారతి ద్వారా దేశవ్యాప్తంగా 1,70,000 సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. వాల్మీకి ఆవాసం ద్వారా ఉచిత ట్యూషన్ సెంటర్లు, బాల సంస్కార కేంద్రాలు, కుట్టు శిక్షణ కేంద్రం తో పాటు ఉచిత కంప్యూటర్

## పొంచివున్న ప్రమాదం!

-మొదటిపేజీ తరువాయి

దోమలను నియంత్రించగలిగితే సగం వ్యాధులు దూరమవుతాయి. ముఖ్యంగా దోమకాటు వల్ల జ్వరాలు ప్రబలే అవకాశం ఎక్కువ. మలేరియా, డెంగీ, గన్యా వంటి వ్యాధులు సోకుతాయి. దోమలు ప్రధానంగా నీరు నిల్వ ఉన్న ప్రాంతాలు, మురుగు కాల్వలు, చెత్త, అపరిశుభ్రత వాతావరణంలో గుడ్లుపెట్టి సంతతిని వ్యాప్తి చేస్తాయి. ఇలాంటి ప్రాంతాలను గుర్తించి దోమల నియంత్రణకు జాగ్రత్తలు తీసుకోవాలి..
గతేడాదితోపాటు ప్రస్తుతం వస్తున్న సీజనల్ వ్యాధులు అధిక సంఖ్యలో కేసులు మహబూబ్నగర్ అర్బన్ ఏరియాలో నమోదవుతున్నాయి. 70 శాతం కేసులు అర్బన్లో వస్తే.. 30 శాతం రూరల్ ఏరియాలో రావడం విశేషం. ప్రధానంగా మహబూబ్నగర్ పట్టణంలోని భగీరథకాలనీ, బీకేరెడ్డికాలనీ, రామయ్యబౌళి, మర్లు, ప్రేమ్నగర్, వీరన్నపేటతోపాటు శివారులో వెలుస్తున్న నూతన కాలనీల్లో సీజనల్ వ్యాధుల వ్యాప్తి ఎక్కువగా ఉంది. ఇంటి చుట్టుపక్కల పరిసరాలు శుభ్రంగా లేకపోవడంతో వ్యాధులు సోకుతున్నాయి. కాగా.. ఈ ఏడాది ఇప్పటికే 58 డెంగీ కేసులు నమోదు కావడం గమనార్హం. ఈ ఏడాది జనవరి నుంచి జూన్ వరకు జిల్లా జనరల్ ఆస్పత్రిలో ఓపీ కేసులు 1,61,016 ఉండగా.. ఐపీ కేసులు 13,221 ఉన్నాయి. ఈ నెల మొదటి వా నుంచి ఓపీతో పాటు ఐపీ కేసులు కొంత మేర పెరిగాయి.

## భూ సమస్యల పై వచ్చిన
## ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి

**జగిత్యాల :** రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు.శుక్రవారం మేడిపల్లి మండలంలోని కట్లకుంట గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా ఫీల్డ్ విచారణ పూర్తి చేసే పరిష్కరించాలని అన్నారు. వచ్చిన దరఖాస్తులలో విచారణ పూర్తయిన వాటిని వెంటనే ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు.రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తుకు వాటి పూర్తి వివరాలు తీసుకోవాలని, భూ భారతి చట్ట ప్రకారం వాటి పరిష్కారానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలని అన్నారు.ఆంతకుముందు మేడిపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు.ఈ సంధర్భంగా పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులతో మాట్లాడారు పాఠ్యాంశం బోధన (ఐఎఫ్పీ) ఇంటర్ యాక్ట్ ప్లాంట్ ప్యానల్ ద్వారా విద్యార్థులకు బోధించేటప్పుడు తరగతి గదిలో విద్యార్థులతో కూర్చొని జిల్లా కలెక్టర్ విద్యా బోధన ను గమనించారు .పాఠశాల విషయాల గురించి విద్యార్థులను, ఉపాధ్యాయులకు అడిగి తెలుసుకున్నారు.వంటగది సామాగ్రి పప్పు దినుసులు వంట నూనె సంబంధించినవి నాణ్యత పరిమాణాలతో ఉండాలని, పిల్లలకు మంచి భోజనం అందించాలి సూచించారు.. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని నీరు నిలువ ఉండకుండా చూడాలని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూడాలని పాఠశాల ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## కళ్యాణ లక్ష్మి, షాధి ముబారక్
## సీఎంఆర్ చెక్కులు పంపిణీ

**కోరుట్ల :** పట్టణంలోని కల్లూర్ రోడ్డు లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం పట్టణ, మండలానికి సంబంధించిన 1 కోటి 7 లక్షల 12 వేల 412 రూపాయల విలువ గల 107 కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కలను ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు.. అలాగే పట్టణ, మండలానికి చెందిన 10 లక్షల 54 వేల రూపాయల విలువగల 37 ముఖ్యమంత్రి సహా నిధి చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు..

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

**- అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, జూన్ 18 (ప్రజా జ్యోతి):** సమాజంలో అంటరానితనం నిర్మూలనకు అక్షరమనే ఆయుధాన్ని ఎక్కుపెట్టిన దార్శనికుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని రాష్ట్ర ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. వనపర్తి మండలం మెంటేపల్లి గ్రామంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విగ్రహదాత, తెలంగాణ ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, విశిష్ట అతిథిగా వనపర్తి నియోజకవర్గ యువ నాయకుడు, ఏఐపిసి నేషనల్ హెడ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ డాక్టర్ జిల్లెల ఆదిత్యరెడ్డి లు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి గజమాల వేసి పూజలు నిర్వహించి విగ్రహాన్ని ఆవిష్కరించారు. తదనంతరం చిన్నారెడ్డి మాట్లాడుతూ సమాజంలో అంటరానితనం నిర్మూలనకు అక్షరమనే ఆయుధాన్ని ఎక్కుపెట్టిన దార్శనికుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. మెంటే పల్లె గ్రామంలో అంబేద్కర్ విగ్రహం పెట్టడానికి 2018లో నేను విగ్రహం ఇప్పిస్తే నేడు ఆవిష్కరణకు జీవం పోసుకున్నదని తెలిపారు. అంబేద్కర్ ఎంతో శ్రమించి కష్టపడి ప్రపంచంలోనే ఉన్నత స్థానాలకు ఎదిగారని, నేటి విద్యార్థులు శ్రద్ధతో చదువుకోని ఉన్నత స్థాయికి ఎదగాలనే ఉద్దేశంతో అంబేద్కర్ విగ్రహాన్ని పాఠశాల ముందు పెట్టుకోవడం జరిగిందని పేర్కొన్నారు. నేటి సమాజంలో ఇద్దరు పిల్లలు ఉన్నా ఉన్నతంగా చదివించుకోవాలనే ఆలోచన తల్లిదండ్రులను లేకుండా పోవడం బాధాకరమని అన్నారు. అంబేద్కర్ చదువులో మంచి ప్రతిభ గల విద్యార్థి కాబట్టి ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం స్కాలర్ షిప్ ఇచ్చి చదివించిందని అన్నారు. లండన్ లో గల లైబ్రరీలో అన్ని పుస్తకాలు చదివిన ముగ్గురు వ్యక్తులలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒకరిని తెలిపారు. అంబేద్కర్ చదువుకొని భారతదేశానికి తిరిగి వచ్చిన సమయంలో భారతదేశ అక్షరాస్య శాతం 12 శాతంగా ఉండేది కానీ నేడు అక్షరాస్యత శాతం 75% పైగా పెరిగిందని ఆ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వాలు కృషి చేశాయని అన్నారు. ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో భారతదేశంలో అత్యధికంగా దళితులకు ఎక్కువ సంఖ్యలో ఇండ్లు నిర్మించి వారి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిందని, ఆనాడు దళితులు సాగుచేసిన భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డికి మాదిగ జాతి అంటే చాలా ఇష్టమని వారిని ఎక్కువగా అభిమానిస్తారని తెలిపారు. భారతదేశంలో అన్ని రాష్ట్రాల కన్నా ముందుగా ఎస్సీ కుల గణన చేసిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. దళిత ఎమ్మెల్యేలను రాష్ట్ర ప్రభుత్వంలో నలుగురిని రాష్ట్ర మంత్రులుగా, ఒక స్పీకర్ గా చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ దేశవ్యాప్తంగా జై బాపు ,జై భీమ్, జై సంవిధాన్ అనే కార్యక్రమంతో ప్రజలను చైతన్య పరుస్తూ రాజ్యాంగం విలువలను తెలియజేసే విధంగా కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర లో రాజ్యాంగాన్ని పరిరక్షించే విధంగా రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా తోడు ఉంటుందనే సంకేతాన్ని ప్రజలకు ఇచ్చారని తెలిపారు. అదే విధంగా ఆదిత్య రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధిక విగ్రహాలు కలిగిన ఏకైక వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. సమాజంలో కుల, మత, సామాజిక ఆర్థిక అంశాలను రూపుమాపడానికి అంబేద్కర్ కృషి చేశారని, అణగారిన వర్గాలకు అంబేద్కర్ నిలువెత్తు రూపం అని కొనియాడారు. బిజెపి ప్రభుత్వ మంత్రి అమిత్ షా నిండు లోక్ సభలో అంబేద్కర్ ను అవమానించారని అంబేద్కర్ లేకుంటే మీకు ఆ పదవులు దక్కేవి కాదని విమర్శించారు. గ్రామంలో గల ప్రజలు తమ పిల్లల్ని మంచి చదువులు చదివించాలని, సమాజంలో చదువు చాలా ముఖ్యమని ఉన్నతంగా చదువుకుంటే వ్యక్తిగా నీకు గుర్తింపు కూడా దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ దళిత నాయకులు సతీష్ మాదిగ, జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు జానకి రాముడు, మెంటే పల్లె గ్రామ మాజీ సర్పంచ్ లు దేవన్న, రామకృష్ణ, బారయ్య, మాజీ ఉప సర్పంచ్ హనుమంతు, పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటన్న యాదవ్, వనపర్తి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోళ్ల వెంకటేష్, రాగి వేణు, సహదేవుడు, గోవింద్, గంధం నాగరాజు, వెల్టూర్ మహేష్, కిరణ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు, మెంటేపల్లి అంబేద్కర్ యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# -హామీలను అమలు చేయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**-బూత్ స్థాయి సమావేశలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు**



ఇటిక్యాల (ప్రజాజ్యోతి )జూన్18: ఇటిక్యాల మండల పరిధిలోని శనిగ పల్లి గ్రామంలో బుధవారం బహుజన్ సమాజ్ పార్టీ బూత్ స్థాయి సమావేశం చేశారు. మండల భాధ్యుడు చిన్న వెంకట్ రాముడు ఏర్పాటు చేసిన సమావేశంకు పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు ముఖ్య అతిధి హాజరు అయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పూలే, అంబేద్కర్ మహనీయుల ఆశయాలను కేవలం బహుజన్ సమాజ్ పార్టీ ద్వారా మాత్రమే సాధ్యమని అన్నారు. మహనీయులు కలలు గన్న ఆశలు, ఆశయాలను భారత రాజ్యాంగ పితమహుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఇచ్చిన ఓటు ద్వారా సాధించ వచ్చు అని అన్నారు.గ్రామ స్థాయి ప్రజలకు పూలే దంపతుల నుండి బహుజన్ సమాజ్ పార్టీ మహిళా బెహెన్ మాయావతిని 4 పర్యాయలు ఉత్తర్ ప్రదేశ్ కు ముఖ్యమంత్రిని చేశారాని కార్యకర్తలకు గుర్తు చేశారు.బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కొరకు బహుజన్ సమాజ్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. నిరంతరం పిడిత వర్గాల కొరకు పోరాటం చేసే ఏకైక రాజకీయ పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ అని అన్నారు. మహనీయుల సిద్ధాంతం మరియు చరిత్రను ప్రజలకు చేరువ చేసి ప్రజలను చైతన్యవంతం చేయడం ద్వారా పార్టీని బలోపేతం చేయడమే కాకుండా అధికారంను కైవసం చేసుకోవచ్చని అన్నారు.ప్రస్తుత పాలకులు మోసపూరిత వాగ్ధనాలతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల ప్రజలను మోసం చేస్తున్నాయని విమర్శలు చేశారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేక పబ్బం గడుపుతున్నాయని అన్నారు.నేటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.క్షేత్ర స్థాయి సమావేశంలో రామాంజనేయులు గౌడ్, బోయ ఈశ్వర్, ఆంజనేయులు, నవీన్ కుమార్, ఇటిక్యాల శివన్న.తదితరులు పాల్గొన్నారు.

## -హామీలను అమలు చేయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**-బూత్ స్థాయి సమావేశలో బి స్ పి జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు**

**ఇటిక్యాల (ప్రజాజ్యోతి )జూన్18:** ఇటిక్యాల మండల పరిధిలోని శనిగ పల్లి గ్రామంలో బుధవారం బహుజన్ సమాజ్ పార్టీ బూత్ స్థాయి సమావేశం చేశారు. మండల భాధ్యుడు చిన్న వెంకట్ రాముడు ఏర్పాటు చేసిన సమావేశంకు పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు ముఖ్య అతిధి హాజరు అయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పూలే, అంబేద్కర్ మహనీయుల ఆశయాలను కేవలం బహుజన్ సమాజ్ పార్టీ ద్వారా మాత్రమే సాధ్యమని అన్నారు. మహనీయులు కలలు గన్న ఆశలు, ఆశయాలను భారత రాజ్యాంగ పితమహుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఇచ్చిన ఓటు ద్వారా సాధించ వచ్చు అని అన్నారు.గ్రామ స్థాయి ప్రజలకు పూలే దంపతుల నుండి బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు మాన్యశ్రీ కాన్సీ రామ్ వరకు చరిత్రను బోదించాలని సూచించారు. కాన్సీ రామ్ తన రాజకీయ చరిష్మాతో ఒక సామాన్య మహిళా బెహెన్ మాయావతిని 4 పర్యాయలు ఉత్తర్ ప్రదేశ్ కు ముఖ్యమంత్రిని చేశారాని కార్యకర్తలకు గుర్తు చేశారు.బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కొరకు బహుజన్ సమాజ్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. నిరంతరం పిడిత వర్గాల కొరకు పోరాటం చేసే ఏకైక రాజకీయ పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ అని అన్నారు. మహనీయుల సిద్ధాంతం మరియు చరిత్రను ప్రజలకు చేరువ చేసి ప్రజలను చైతన్యవంతం చేయడం ద్వారా పార్టీని బలోపేతం చేయడమే కాకుండా అధికారంను కైవసం చేసుకోవచ్చని అన్నారు.ప్రస్తుత పాలకులు మోసపూరిత వాగ్ధనాలతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల ప్రజలను మోసం చేస్తున్నాయని విమర్శలు చేశారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేక పబ్బం గడుపుతున్నాయని అన్నారు.నేటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.క్షేత్ర స్థాయి సమావేశంలో రామాంజనేయులు గౌడ్, బోయ ఈశ్వర్, ఆంజనేయులు, నవీన్ కుమార్, ఇటిక్యాల శివన్న.తదితరులు పాల్గొన్నారు.

## ఔట్డోర్ అడ్వర్టైజింగ్‌పై ప్రభుత్వం సమగ్ర ప్రకటనల విధానం ప్రకటించాలి

**హైదరాబాద్ :** ప్రస్తుత పరిస్థితుల్లో ఔట్డోర్ అడ్వర్టైజింగ్ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారించాలని,, తెలంగాణలో సమగ్ర ప్రకటనల విధానం ప్రకటించాలని ఔట్డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ (అడ్వర్టైజింగ్ పరిశ్రమ) తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమండ్ చేసింది. బుదవారం హైదరాబాద్ లో ఏర్పతుచిసిన మీడియా సమావేశం లో అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ మాకు సమగ్ర ప్రకటనల విధానం కావాలని, అన్ని రకాల ఏజెన్సీలను సమానంగా పరిగణిం చేలా పాలసీ ఉండాలని కోరారు. హోర్డింగ్ల పరిమాణం, ఎత్తుపై పరిమితులు.జనాభా వారీగా పన్ను వసూలు.అన్ని టెండర్లు పారదర్శకతతో, బహిర్గతంగా ఉండాలని కోరారు.. 5 సంవత్సరాల కాలానికి అనుమతులు ఇవ్వాలి ఏజెన్సీలకు వ్యాపార రుణాలు అందించాలిని, అన్ని ఏజెన్సీలకు సమాన అవకాశాలను కల్పించాలని విజ్ఞప్తి చేసారు. జీహెచ్ఎంసీ పరిధిలో రికార్డుల ప్రకారం మొత్తం 2,400 హోర్డింగులు ఉన్నాయి. ఈ హోర్డింగ్లపై ప్రకటనల ద్వారా జీహెచ్ఎంసీకి ఏడాదికి రూ.30 కోట్ల ఆదాయం సమకూరేది. ప్రకటనల పన్నులు కాకుండా, హెచ్ఎండీఏ, వాటర్ వర్క్స్, పోలీస్ డిపార్ట్మెంట్ వంటి ప్రభుత్వ విభాగాలు మా వంటి ప్రకటనల ఏజెన్సీలకు హోర్డింగ్ ఏర్పాటుకు ప్రోపర్టీని లీజుకు ఇవ్వడం ద్వారా జీహెచ్ఎంసీ అదనంగా మరో రూ.10 కోట్ల ఆదాయాన్ని ఆర్జించేది. 2005 తర్వాత జీహెచ్ఎంసీ పరిధులు విస్తరించాయి. కానీ, విస్తరించిన ప్రాంతాలలో కొత్త హోర్డింగ్ల ఏర్పాటుకు అనుమతులు జారీ చేయలేదు. జీహెచ్ఎంసీ (ఓఆర్ఆర్) వరకు విస్తరించిన పరిధుల వరకు అనుమతులు ఇచ్చి ఉంటే ఇప్పటికి ఇంచుమించుగా 10,000 హోర్డింగ్లు అందుబాటులో ఉండాలి.

# గురుకుల పాఠశాలలు,సంక్షేమ వసతి గృహాలు,

మహబూబ్ నగర్ జూన్ 18 ( ప్రజా జ్యోతి ప్రతినిధి ) ఎస్.సి.,ఎస్.టి.,బి.సి,మైనార్టీ.కె.జి.బి.వి లు పరిశుభ్రంగా ఉంచడం తో పాటు విద్యార్థినీ, విద్యార్థులు చదువుకునేందుకు అనువైన మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని విడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ఎస్.సి, ఎస్.టి, బి.సి.మైనార్టీ సంక్షేమ అధికారులు, గురుకుల పాఠశాలల ఆర్.సి. ఓ.లు,డి. సి. ఓ లు, ఎం. ఈ. ఓ లతో సమావేశం నిర్వహించి విద్యార్థుల ఎన్ రోల్ మెంట్, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫాం పంపిణీ, రిపేర్ పనులు సమీక్షించారు. ఈ సమావేశానికి వెబెక్స్ ద్వారా గురుకుల పాఠశాలల ప్రిన్సిపల్స్, సంక్షేమ వసతి గృహాల వార్డెన్, కె.జి.బి.వి స్పెషల్ ఆఫీసర్ లు హాజరయ్యారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు యూనిఫామ్స్, టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్ ఎంత మందికి అందజేశారని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మహాత్మా జ్యోతి బా పూలే గురుకుల పాఠశాలల్లో పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, యూనిఫాం లు పంపిణీ అయినట్లు, మిగతా పాఠశాలల్లో టెక్స్ట్ బుక్ అందాయని,



యూనిఫాంలు అంద లేదని కలెక్టర్ కు తెలిపారు. యూనిఫాం లు త్వరిత గతిన మహిళా సంఘాల ద్వారా కుట్టించి అంద చేయాలని డి.ఆర్.డి. ఓ ను ఆదేశించారు. యూనిఫాం లు కుట్టుట క్వాలిటీ తో చేయాలని సూచించారు. కేజీబీవీ, రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారని, ఇంకా ఎంత మంది హాజరు కావలసివుందని అడిగి తెలుసుకున్నారు. ఇంకా కళాశాల, పాఠశాలలకు రాని విద్యార్థుల తల్లిదండ్రులకు గురుకుల పాఠశాలల, ప్రిన్సిపాల్ లు ఫోన్ చేసి విద్యార్థులు తరగతులకు హాజరయ్యేలా చూడాలని ఆదేశించారు.

# వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరులో జాప్యం చేస్తే చర్యలు

-దరఖాస్తు చేసుకున్న రైతులకు కనెక్షన్లు ఇవ్వాలి

-అధికారుల సమీక్షలో మంత్రి జూపల్లి కృష్ణారావు

నాగర్ కర్నూల్ :జూన్ 18ప్రజా జ్యోతి ఇది రైతు ప్రభుత్వం రైతును రాజును చేయాలనే ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా విద్యుత్ శాఖ అధికారులు పని చేయాలని, దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ విద్యుత్ లైన్ ,ట్రాన్స్ఫర్లను ఏర్పాటు చేయాలని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు.బుధవారం హైదరాబాద్ లోని డా. బీఆర్.అంబేద్కర్ సచివాయంలో మంత్రి విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో కొల్లాపూర్ నియోజకవర్గంలో నెలకొన్న విద్యుత్ సమస్యలు, విద్యుత్ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు,లైన్ల నిర్మాణం, పవర్ ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యం పెంచడం, విద్యుత్తు ఉప కేంద్రాల్లో అదనపు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయడం,పాత ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యం పెంచడం, విద్యుత్తు ఉప కేంద్రాల్లో సామర్థ్యం పెంచడం, కొత్తగా విద్యుత్తు ఉప కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై మంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గంలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు,స్తంభాలు, వైర్లు, ట్రాన్స్ఫార్మర్ల కోసం రైతులు ఇబ్బంది పడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని, దరఖాస్తు చేసుకున్న రైతులందరికీ విద్యుత్ లైన్, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నియంత్రికలను ఏర్పాటు చేసి లో-హై వోల్టేజ్ సమస్యలు లేకుండా రైతులకు నిరాంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని, వెంటనే సమస్యలు పరిషారమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.సబ్స్టేషన్లలో ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చోట కొత్త సబ్స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు,విద్యుత్



పోల్స్, ట్రాన్స్ఫార్మర్లు, వైర్లు ఎక్కడ అవసరం ఉన్నా అధికారులు బింగించేందుకు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలన్నారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు,స్తంభాలు, వైర్లు, కొత్త లైన్లు, ట్రాన్స్ఫార్మర్లు, సబ్ సబ్ స్టేషన్ల ఏర్పాటు, విద్యుత్ లైన్ల మరమ్మతులపై దృష్టి సారించి త్వరితగతిన వాటిని పూర్తి చేయాలని, తదుపరి సమీక్ష నాటికి అధికారులంతా పూర్తి సమాచారంతో రావాలని, ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చినప్పుడు సమస్యను తక్షణమే పరిష్కరించే విధంగా చొరవ చూపాలని,అలాకాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.కొల్లాపూర్ పట్టణంలోని 100 పడకల ఆసుపత్రిలో విద్యుత్ సరఫరాలో సమస్యలు తలెత్తుతున్నాయని, కరెంట్ కోతలు ఉన్నాయని, దీని వల్ల రోగులు ముఖ్యంగా డయాలసిస్ పేషంట్లు ఇబ్బందులు పడుతున్నారని,సమస్యను అధిగమించేందుకు కొత్త విద్యుత్ లైన్ ఏర్పాటు చేయాలన్నారు. మల్లేశ్వరంలో కొత్త విద్యుత్ లైన్ ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ సమీక్షలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ,తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ అలీ,ఎస్.ఇ,డీఈలు పాల్గొన్నారు.

## కొండకల్ గ్రామం, మున్సిపల్ చిన్న శంకర్ పల్లి వార్డులో భూభారతి చట్టంపై రెవెన్యూ అవగాహన సదస్సు

తాసిల్దార్ సురేందర్...

డిప్యూటీ తాసిల్దార్ బాలకృష్ణారెడ్డి....

**శంకర్ పల్లి:** శంకర్ పల్లి మండలంలోని కొండకల్ గ్రామపంచాయతీ ప్రాంగణంలో భూభారతి చట్టం%-%2025పై రెవెన్యూ అవగాహన సదస్సు బుధవారం నాడు శంకర్ పల్లి డిప్యూటీ తహసిల్దార్ బాలకృష్ణారెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు, గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. సదస్సులో రెవెన్యూశాఖ అధికారులు మాట్లాడుతూ, ధరణి పోర్టల్ వల్ల భూముల రిజిస్ట్రేషన్ మరియు రికార్డు నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలకు భూభారతి చట్టం పరిష్కారం చూపుతుందని తెలిపారు. కొత్త చట్టం ద్వారా భూముల పట్ల ఉన్న అనుమానాలు తొలగి, భూ హక్కులపై స్పష్టత కలుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ భూ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు ప్రతి ఒక్కరి ఫిర్యాదును పరిశీలించి తగిన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామస్థులు ఈ సదస్సును వినూత్న ప్రస్థానంగా అభివర్ణించారు. భవిష్యత్‌లో ఇలాంటి కార్యక్రమాలు మరింత మంది రైతులకు ఉపయోగపడే విధంగా జరగాలని ఆకాంక్షించారు. అదేవిధంగా మున్సిపల్ కేంద్రంలో గల చిన్న శంకర్ పల్లి వార్డులో తహసిల్దార్ సురేందర్ రెవెన్యూ సదస్సు నిర్వహించారు. తహసిల్దార్ మాట్లాడుతూ కొండకల్ గ్రామంలో 73 దరఖాస్తులు, చిన్న శంకర్ పల్లి వార్డులో 69 దరఖాస్తులు వచ్చాయని సత్వరమే పరిశీలించి రైతుల యొక్క సమస్యలు తీరుస్తామని ఆయన తెలిపారు.

## -హామీలను అమలు చేయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

-బూత్ స్థాయి సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు

**ఇటిక్యాల (ప్రజాజ్యోతి )జూన్18:** ఇటిక్యాల మండల పరిధిలోని శనిగ పల్లి గ్రామంలో బుధవారం బహుజన్ సమాజ్ పార్టీ బూత్ స్థాయి సమావేశం చేశారు. మండల భాధ్యుడు చిన్న వెంకట్ రాముడు ఏర్పాటు చేసిన సమావేశంకు పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు ముఖ్య అతిథి హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే, అంబేద్కర్ మహనీయుల ఆశయాలను కేవలం బహుజన్ సమాజ్ పార్టీ ద్వారా మాత్రమే సాధ్యమని అన్నారు. మహనీయులు కలలు గన్న ఆశలు, ఆశయాలను భారత రాజ్యాంగ పితమహుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఇచ్చిన ఓటు ద్వారా సాధించ వచ్చు అని అన్నారు.గ్రామ స్థాయి ప్రజలకు పూలే దంపతుల నుండి బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు మాన్యశ్రీ కాన్షీ రామ్ వరకు చరిత్రను బోధించాలని సూచించారు. కాన్షీ రామ్ తన రాజకీయ చరిష్మాతో ఒక సామాన్య మహిళా బెహెన్ మాయావతిని 4 పర్యాయలు ఉత్తర్ ప్రదేశ్ కు ముఖ్యమంత్రిని చేశారాని కార్యకర్తలకు గుర్తు చేశారు.బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కొరకు బహుజన్ సమాజ్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. నిరంతరం పిడిత వర్గాల కొరకు పోరాటం చేసే ఏకైక రాజకీయ పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ అని అన్నారు. మహనీయుల సిద్ధాంతం మరియు చరిత్రను ప్రజలకు చేరువ చేసి ప్రజలను చైతన్యవంతం చేయడం ద్వారా పార్టీని బలోపేతం చేయడమే కాకుండా అధికారంను కైవసం చేసుకోవచ్చని అన్నారు.ప్రస్తుత పాలకులు మోసపూరిత వాగ్దానాలతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల ప్రజలను మోసం చేస్తున్నాయని విమర్శలు చేశారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేక పబ్బం గడుపుతున్నాయని అన్నారు.నేటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.క్షేత్ర స్థాయి సమావేశంలో రామాంజనేయులు గౌడ్, బోయ ఈశ్వర్, ఆంజనేయులు, నవీన్ కుమార్, ఇటిక్యాల శివన్న,తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న చిరుతల రామాయణం



**నాగర్ కర్నూల్,జూన్ 18ప్రజా జ్యోతి** తెలకపల్లి మండల పరిధిలోని బొప్పల్లి గ్రామం లో గ్రామ కళాకరుల ఆధ్వర్యంలో నిర్వహించిన చిరుతల రామాయణ నాటకం అలరించిందని కేసరి కళా వేదిక అధ్యక్షులు తగిలి వెంకటపతి అన్నారు.బొప్పల్లిలో మంగళవారం రాత్రి గ్రామ పెద్దలు యువకుల సహాయ సహకారంతో గ్రామ కళాకారులు మాస్టర్ పరశురాం,లింగస్వామిల ఆధ్వర్యంలో నిర్వహించిన నాటకం ఎంతగానో ఆకట్టుకున్నదని అన్నారు.గ్రామానికి చెందిన సీనియర్ రంగస్థల కళాకారులు తగిలి వెంకటపతి మాట్లాడుతూ అంతరించిపోతున్న సాంప్రదాయ కళలను కాపాడుట సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని నాటకాల ద్వారా సమాజంలో నీతి, న్యాయం,ధర్మాలను విరివిగా ప్రచారం చేశాయని, టీవీలు సామాజిక మాధ్యమాల కాలంలో కూడ ఇంకా గ్రామాలలో రామాయణం నాటకం ద్వారా ప్రజా కళలకు ఆధరణ తగ్గలేదన్నారు.

# తరగతి గదులు, హాస్టల్ గదులను పరిశుభ్రంగా ఉంచాలి



కలెక్టర్ విజయేందిర బోయి



మహబూబ్ నగర్ జూన్ 18 ( ప్రజా జ్యోతి ప్రతినిధి ) ఎస్.సి.,ఎస్.టి.,బి.సి,మైనార్టీ.గురుకుల పాఠశాలలు,సంక్షేమ వసతి గృహాలు, కె.జి.బి.వి లు పరిశుభ్రంగా ఉంచడం తో పాటు విద్యార్థినీ, విద్యార్థులు చదువుకునేందుకు అనువైన మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని విడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ఎస్.సి, ఎస్.టి, బి.సి.మైనార్టీ సంక్షేమ అధికారులు, గురుకుల పాఠశాలల అర్.సి. ఓ.లు,డి. సి. ఓ లు, ఎం. ఈ. ఓ లతో సమావేశం నిర్వహించి విద్యార్థుల ఎన్ రోల్ మెంట్, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫాం పంపిణీ, రిపేర్ పనులు సమీక్షించారు. ఈ సమావేశానికి వెబెక్స్ ద్వారా గురుకుల పాఠశాలల ప్రిన్సిపల్స్, సంక్షేమ వసతి గృహాల వార్డెన్, కె.జి.బి.వి స్పెషల్ ఆఫీసర్ లు హాజరయ్యారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు యూనిఫామ్స్, టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్ ఎంత మందికి అందజేశారని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మహాత్మా జ్యోతి బా పూలే గురుకుల పాఠశాలల్లో పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, యూనిఫాం లు పంపిణీ అయినట్లు, మిగతా పాఠశాలల్లో టెక్స్ట్ బుక్ అందాయని, యూనిఫాంలు అంద లేదని కలెక్టర్ కు తెలిపారు. యూనిఫాం లు త్వరిత గతిన మహిళా సంఘాల ద్వారా కుట్టించి అంద చేయాలని డి.అర్.డి. ఓ ను ఆదేశించారు. యూనిఫాం లు కుట్టుట క్వాలిటీ తో చేయాలని సూచించారు. కేజీబీవీ, రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారని, ఇంకా ఎంత మంది హాజరు కావలసివుందని అడిగి తెలుసుకున్నారు. ఇంకా కళాశాల, పాఠశాలలకు రాని విద్యార్థుల తల్లిదండ్రులకు గురుకుల పాఠశాలల, ప్రిన్సిపాల్ లు ఫోన్ చేసి విద్యార్థులు తరగతులకు హాజరయ్యేలా చూడాలని ఆదేశించారు. అదే విధంగా ఫోన్ ద్వారా మెసేజ్ లు కూడా పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. కేజీబీవీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 5వ తరగతి లో చేరే విద్యార్థులు ఎంత వరకు చదవగలుగుతున్నారో పరిశీలించాలని, వారికి తెలుగు, ఇంగ్లీష్, హిందీలో చదవడం, రాయడం రావాలని, అలాగే వారికి గుణింతాలు, వర్ణమాల వంటివి కొన్ని రోజులపాటు వారికి నేర్పించేలా, ముఖ్యంగా నోట్ బుక్ లో విద్యార్థులు ఏరోజు తేదిని ఆ రోజు వేసి రాసేలా శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆ తర్వాత పాఠ్య పుస్తకాల లోని సబ్జెక్ట్ విద్యార్థులకు నేర్పించాలని ప్రిన్సిపల్స్ కు తెలిపారు. కేజీబీవీ, రెసిడెన్షియల్ పాఠశాలల్లో, కళాశాలలను శుభ్రంగా ఉంచుకోవాలని, బాత్రూములు, తలుపులు, మంచి నీరు, కుళాయిలు, పైపులు, కిచెన్, డైనింగ్ హాల్, ఎలక్ట్రిసిటీ, లైట్లు వంటి మౌలిక సదుపాయాలు శుభ్రంగా, పనిచేసేలా రిపేర్లు వుంటే చేయించుకోవాలని. పాఠశాల ఆవరణ లో చెత్త, పాత సామాన్లు వంటివి లేకుండా చూడాలని. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం అందించాలని, పాడైపోయిన కూరగాయలు, గుడ్లు వంటివి తీసుకోకుండా జాగ్రత్త వహించాలని ప్రిన్సిపల్స్ ను కలెక్టర్ ఆదేశించారు. బాలికల క్యాంపస్ లో ఎక్కడ చీకటి లేకుండా లైటింగ్ ఏర్పాటు చేసుకోవాలని. ఆహారం వండిన తర్వాత రుచి చూడాలని, రిజిస్టర్లో రోజు వారిగా నమోదు చేయాలని. మెడికల్, హెల్త్ చెకప్స్ చేయడానికి డాక్టర్స్ వచ్చినప్పుడు ప్రతి విద్యార్థికి వేరు వేరుగా ఫైల్స్ ను ఉపయోగించాలని, విద్యార్థుల హెల్త్ చెకప్ కి సంబంధించిన వివరాలను ఆ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ప్రిన్సిపల్ వద్ద అందుబాటులో ఉండాలన్నారు. ప్రతి క్యాంపస్ లో కంప్లైంట్ బాక్స్ ను ఏర్పాటు చేయాలని. కంప్యూటర్, ల్యాబ్ లు అన్ని క్యాంపస్ లలో పని చేయాలని అన్నారు. కేజీబీవీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో, కళాశాలలో ఏమైనా రిపేర్లు, సమస్యలు ఉన్నాయని సంబంధిత ప్రిన్సిపల్స్, అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. 2025-26 సంవత్సరానికి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల మహబూబ్ నగర్ ఆధ్వర్యంలో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి అనే పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డీఈవో ప్రవీణ్ కుమార్, డి.అర్.డి. ఓ నరసింహులు,మైనార్టీ సంక్షేమ అధికారి శంకరా చారి,బి. సి.అభివృద్ధి అధికారిణి ఇందిర, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె.జనార్దన్, ఎస్.సి.అభివృద్ధి అధికారిణి డి.సునీత, సి.ఎం. ఓ బాలు యాదవ్, ఏ.ఎం.ఓ.డి శ్రీనివాస్, ఎంఈవో లు, గురుకుల పాఠశాలల అర్.సి. ఓ.లు డి.సి.ఓ లు ప్రిన్సిపల్స్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలి

-మానిటరింగ్ అధికారి షర్ఫోద్దీన్




నాగర్ కర్నూల్ : జూన్ 18 ప్రజా జ్యోతి బిజినపల్లి మండలం లోని ఖానాపూర్ లోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల బోధనను మానిటరింగ్ అధికారి షర్ఫుద్దీన్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులు టీచింగ్ డైరీలో రోజువారీగా విద్యార్థులలో తీసుకురావాల్సిన అభ్యాసనా నైపుణ్యాలను రాయాలని, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుడు, విద్యార్థుల తల్లి దండ్రులు కలిసి పాఠశాల అభివృద్ధి కోసం కోసం ప్రత్యేక ప్రణాళికలు రాసుకుని అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజారెడ్డి,ఉపాధ్యాయులు,సిఆర్పి పాల్గొన్నారు.

# పల్లె పల్లెకు రోడ్ పనులకు శంకుస్థాపన.



గుండుమాల్: ప్రతినిధి జూన్18 ప్రజాజ్యోతి గుండుమాల్ మండలంలో కొత్తపల్లి మెయిన్ రోడ్డు నుండి కొమ్మూరు వరకు రోడ్డు వేయుటకు శంకుస్థాపన చేశారు .ఈ కార్యక్రమంలో గుండుమాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎస్. విక్రమ్ రెడ్డి ఎక్స్ ఎంపీపీ మధుకర్ రావు జీపీటీసీ ప్రకాష్ రెడ్డి గ్రామ అధ్యక్షుడు టి.సుధాకర్ రెడ్డి అదే విధంగా తండా ప్రజలు పాలుగొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ..



దేవరకద్ర జూన్ 18 ప్రజా జ్యోతి దేవరకద్ర మండల పరిధిలోని బస్వాయిపల్లి గ్రామంలో బుధవారము ఎంపీడీఓ శ్రీనివాస్ రావు, ఆధ్వర్యంలో గ్రామానికి వచ్చిన 21మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులతో భాగంగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. ఇంటి నిర్మాణం కోసం ముగ్గు పోసి ప్లానింగ్ ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో ఏఈ, మండల్ స్పెషల్ ఆఫీసర్ లక్ష్మినారాయణ గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విక్రవర్ధన్ రెడ్డి,గ్రామ సినియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి, బాలరాజ్, గోవర్ధన్, శివ, వాకిటి లక్ష్మినారాయణ, శ్రీహరి ఫక్రుద్దీన్, సురేష్, శంకర్ గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పొగకును పరిశీలించిన బాసు హనుమంతు నాయుడు



గద్వాల (ప్రజా జ్యోతి) జూన్ 18:గద్వాల నియోజకవర్గం గట్టు మండలం మిట్టదొడ్డి, చాగదోన ,ముచ్చోనిపల్లి, తుమ్మలపల్లె గ్రామాలకు చెందిన దాదాపు 80 మంది రైతుల 1000- 1100 ల పొగాకు బేళ్లను గత 2 నెలల నుంచి కంపెనీ వారు కొనకపోవడంతో తెలపడంతో వెంటనే మిట్టదొడ్డి ఆశ్రమం దగ్గరకు వెళ్ళి,రైతులు పార్టీ నాయకులతో కలిసి, గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాసు హనుమంతు నాయుడు సందర్శించారు కంపెనీ యజమాని సునీల్ తో చారవాణి ద్వారా మాట్లాడి వెంటనే పొగాకు బేళ్ల కొనుగోలు చేయాలని సూచించారు వెంటనే కంపెనీ వారు స్పందిస్తూ మీసూచన మేరకు తప్పకుండా 10-15 రోజుల్లో కొనుగోలు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. .రైతులు పండించిన పొగాకు పంట ను గత రెండు నెలల నుంచి కంపెనీ వారు కొనకపోవడం ఏమిటిఅని ప్రశ్నించారు కంపెనీలు, వ్యాపారులు, దళారులు అంతా కలిసి రైతులను నిండా ముంచేస్తున్నారు అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎల్లందొడ్డి రాజునాయుడు, మద్దిలేటి, రాజు, నల్లగట్టు రాముడు,ఈరన్న, ఉరుకుంద, నరసింహులు, గోవిందు, వినోద్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# హామీలను అమలు చేయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు





-బూత్ స్థాయి సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు

**ఇటిక్యాల జూన్18 ::(ప్రజాజ్యోతి ):: -** ఇటిక్యాల మండల పరిధిలోని శనిగ పల్లిలో బుధవారం బహుజన్ సమాజ్ పార్టీ బూత్ స్థాయి సమావేశంను ఏర్పాటు చేశారు. మండల భాధ్యుడు చిన్న వెంకట్ రాముడు ఏర్పాటు చేసిన సమావేశంకు పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు ముఖ్య అతిధిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పూలే, అంబేద్కర్ మహనీయుల ఆశయాలను కేవలం బహుజన్ సమాజ్ పార్టీ ద్వారా మాత్రమే సాధ్యమని అన్నారు. మహనీయులు కలలు గన్న ఆశలు, ఆశయాలను భారత రాజ్యాంగ పితమహుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఇచ్చిన ఓటు ద్వారా సాధించ వచ్చు అని అన్నారు.గ్రామ స్థాయి ప్రజలకు పూలే దంపతుల నుండి బహుజన్ సమాజ్ పార్టీ సూచించారు. కాన్షీ రామ్ తన రాజకీయ చరిష్మాతో ఒక సామాన్య మహిళా బెహెన్ మాయావతిని 4 పర్యాయలు ఉత్తర్ ప్రదేశ్ కు ముఖ్యమంత్రిని చేశారని ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలకు గుర్తు చేశారు.బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కొరకు బహుజన్ సమాజ్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. నిరంతరం పిడిత వర్గాల కొరకు పోరాటం చేసే ఏకైక రాజకీయ పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ అని అన్నారు. మహనీయుల సిద్ధాంతం మరియు చరిత్రను ప్రజలకు చేరువ చేసి ప్రజలను చైతన్యవంతం చేయడం ద్వారా పార్టీని బలోపేతం చేయడమే కాకుండా అధికారంను కైవసం చేసుకోవచ్చని అన్నారు.ప్రస్తుత పాలకులు మోసపూరిత వాగ్దనాలతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల ప్రజలను మోసం చేస్తున్నాయని విమర్శలు చేశారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేక పబ్బం గడుపుతున్నాయని అన్నారు.నేటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.క్షేత్ర స్థాయి సమావేశంలో రామాంజనేయులు గౌడ్, బోయ ఈశ్వర్, ఆంజనేయులు, నవీన్ కుమార్, ఇటిక్యాల శివన్న.తదితరులు పాల్గొన్నారు

# రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలి

-మండల తాసిల్దార్,వ్యవసాయ అధికారికి వినతి పత్రం అందజేసిన గాదిరాల్ గ్రామ రైతులు

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 18:** మహబూబ్ నగర్ జిల్లా. మహమ్మదాబాద్ : పట్టా పాసు పుస్తకం ఉన్న రైతులందరికీ రైతు భరోసా అందించాలని మహమ్మదాబాద్ మండలంలోని గాదిరాల్ గ్రామ మాజీ సర్పంచ్ వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో రైతులు బుధవారం మహమ్మదాబాద్ మండల తహసిల్దార్ కు.మండల వ్యవసాయ అధికారికి వినతి పత్రం అందజేశారు. రైతు భరోసా నిధులు గ్రామంలో అర్హులైన రైతులకు కొందరికి అంది చాలావరకు అందడం లేదని వినతి పత్రంలో పేర్కొన్నారు. అధికార పార్టీకి చెందిన ఓ కార్యకర్త కొన్ని సర్వే నెంబర్లలో తమ పార్టీ కాని వారికి రైతు భరోసా నిధులు రాకుండా.అధికారులు గ్రామానికి ఎంక్వయిరీ కి వచ్చినప్పుడు ఫీల్డ్ వెరిఫికేషన్ వెళ్లకుండా ఓ ఇంట్లో కూర్చొని వారికిఅనుకూలంగా. పార్టీకి చెందిన వారికి రైతు భరోసా వచ్చేలా అధికారులకు చెప్పి అనుకూలంగా లేని. పార్టీ కానీ వారికి తీపిచ్చారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాకు ఫోన్ చేసి నేను చెప్పినట్లు వింటే రైతు



భరోసా పైసలు ఎట్లా రావో నేను చూస్తానంటూ ఓ కార్యకర్త చెప్తున్నాడని అంటే ఆయన చెప్పినట్లు వినాలని అనడం ఎంతవరకు సమంజసం అని.గత సీజన్లో కూడా చాలామందికి అర్హులకు రైతు భరోసా నిధులు జమకాకపోవడంతో అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేదన్నారు. అధికారులు పరిశీలించి అర్హులైన రైతులందరికీ రైతు భరోసా నిధులు అందజేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ రైతులు కోట్ల రాములు, చౌదరి నారాయణ.పుట్టి శంకరయ్య. శీలం హనుమయ్య. బద్దికే బాలయ్య. పొగాకు రాములు తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు బేలను సందర్శించిన బాసు హనుమంతు నాయుడు

**గద్వాల (ప్రజా జ్యోతి) జూన్ 18:**గద్వాల నియోజకవర్గం గట్టు మండలం మిట్టదొడ్డి, చాగదోన, ముచ్చోనిపల్లి, తుమ్మలపల్లె గ్రామాలకు చెందిన దాదాపు 80 మంది రైతుల 1000- 1100 ల పొగాకు బేళ్లను గత 2 నెలల నుంచి కంపెనీ వారు కొనకపోవడంతో తెలపడంతో వెంటనే మిట్టదొడ్డి ఆశ్రమం దగ్గరకు వెళ్ళి, రైతులు



పార్టీ నాయకులతో కలిసి, గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాసు హనుమంతు నాయుడు సందర్శించారు కంపెనీ యజమాని సునీల్ తో చారవాణి ద్వారా మాట్లాడి వెంటనే పొగాకు బేళ్ల కొనుగోలు చేయాలని సూచించారు వెంటనే కంపెనీ వారు స్పందిస్తూ మీసూచన మేరకు తప్పకుండా 10-15 రోజుల్లో కొనుగోలు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. .రైతులు పండించిన పొగాకు పంట ను గత రెండు నెలల నుంచి కంపెనీ వారు కొనకపోవడం ఏమిటిఅని ప్రశ్నించారు కంపెనీలు, వ్యాపారులు, దళారులు అంతా కలిసి రైతులను నిండా ముంచేస్తున్నారు అని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో ఎల్లందొడ్డి రాజునాయుడు, మద్దిలేటి, రాజు, నల్లగట్టు రాముడు, ఈరన్న, ఉరుకుందు, నరసింహులు, గోవిందు, వినోద్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి నేటి పర్యటన వివరాలు

**నాగర్ కర్నూల్:జూన్ 18** ప్రజా జ్యోతి ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి నేడు(గురువారం)వివిధ కార్యక్రమాలలో పాల్గొంటారు. ఉ: 08.30 నుంచి 10.30 వరకు నాగర్ కర్నూల్ పట్టణంలో వివిధ వార్డులలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసి పనులను ప్రారంభిస్తారు.11:00 గంటలకు తాడూర్ మండల పరిధిలోని ఇంద్రకల్,లచ్చిరామ్ తండాలలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభిస్తారు. మ : 12:00 గం.లకు అంతారంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేస్తారు.01:00 గంటకు నాగర్ కర్నూల్ మండలంలోని మంతటి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు, సీసీ రోడ్లకు,డ్రైనేజీలకు భూమి పూజ చేసి పనులను ప్రారంభిస్తారు.

## ఎస్సీస్టడీ సర్కిల్ బంజారా హిల్స్ నందు సివిల్స్ అభ్యర్థులకు ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**మహబూబ్ నగర్ జూన్ 18 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )** తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్, బంజారా హిల్స్, హైదరాబాద్ నందు 2025 26 సంవత్సరానికి నిర్వహించే సివిల్స్ ప్రిలిమ్స్ మరియు మెయిన్స్ ఉచిత శిక్షణకు, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నందు గల ఎస్సీ ఎస్టీ బీసీ మరియు మైనారిటీ అభ్యర్థులు వెబ్ సైటు నందు తేది: 18.06.2025 నుండి తేది: 07.07.2025 లోపు ఆన్ లైన్ దరఖాస్తులను చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు డి. సునీత మరియు జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కాడం శ్రీనివాస్ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ శిక్షణకు రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల నుండి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు రాత పరీక్ష నిర్వహించడం ద్వారా ఎంపిక చేస్తారని తెలిపారు. అభ్యర్థులు జనరల్/ ప్రొఫెషనల్ డిగ్రీ నందు ఉత్తీర్ణులై, వారి తల్లి తండ్రుల వార్షిక ఆదాయం 3.00 లక్షలకు మించరాదని మరియు ఎటువంటి ఉద్యోగం చేయకూడని వారు అర్హులని తెలిపారు. ప్రవేశ పరీక్ష హైదరాబాద్ మరియు ఎంపిక చేయబడిన ఇతర సెంటర్ల నందు తేది: 13.07.2025 న ఉంటుందని, ఆ పరీక్ష లో అభ్యర్థులకు వచ్చిన మార్కుల మెరిట్ ఆధారంగా రూల్ ఆఫ్ రిజర్వేషన్ పద్ధతి లో ఎస్సీ లకు 75, ఎస్టీ లకు 10 మరియు బిసి లకు 15 ప్రకారంగా ఎంపిక చేస్తారని, మొత్తంగా అమ్మాయిలకు 33.33 సీట్లు రిజర్వ్ అయి ఉంటాయని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు ఎస్సీ స్టడీ సర్కిల్, బంజారా హిల్స్ నందు 10 నెలల పాటు రెసిడెన్షియల్ పద్ధతి లో సివిల్స్ శిక్షణ ఉంటుందని తెలిపారు. పూర్తి వివరాలకు వెబ్సైటు నందు నోటిఫికేషన్ ను చూడగలరు.

## ఉచిత సహకార ఉపకరణాల కోసం దరఖాస్తు చేయాలి

**మహబూబ్ నగర్ జూన్ 18 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )** తెలంగాణ ప్రభుత్వం దివ్యంగుల, వయోవృద్ధులు మరియు ట్రాన్స్ జెండర్స్ వ్యక్తుల సాధికారత శాఖ, తెలంగాణ వికలాంగుల సహకార సంస్థ ద్వారా రాష్ట్రంలోని వివిధ వర్గాల వికలాంగులకు ఉచితంగా సహాయ ఉపకరణాలు 2024-25 దరఖాస్తు తేదీని 18.06. 2025 నుండి 27/06/2025 వరకు పొడిగించబడినది. కావున దరఖాస్తుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోగలరని శ్రీమతి ఎస్. జరీనా బేగం, జిల్లా సంక్షేమ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్ లైన్ పోర్టల్

# మద్దూర్ లో జోగిని,ఒంటరి,మహిళలకు సంక్షేమ పథకాలపై అవగాహనా సదస్సు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూన్18:**నారాయణ పేట జిల్లా మద్దూర్ మండల కేంద్రం లో అపరేషన్ మెర్సీ ఇండియా ఫౌండేషన్ అధ్వర్యంలో మహిళలు సమాజం లో ఎదుర్కుంటున్న సమస్యల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన చైల్డ్ హెల్ప్ లైన్ డిస్టిక్ కో ఆర్డినేటర్ జి.నర్సింలు మాట్లాడుతూ సమాజం లో మహిళలు చాలా విషయాల్లో వెనురబడి పోతున్నారు.దానికి ప్రధాన కారణం నిరక్షరాస్యత,మూఢనమ్మరాలు:ఆర్థిర పరమైన మత పరమైన ఇతర కారణాలు ఉండటం వల్ల సమాజంలో పురుషులతో సమానంగా స్త్రీలను ముందుకు తీసుకుపోవడం లో విఫలం అవుతునము కాబట్టి ప్రతి కుటుంబంలో తల్లిదండ్రులు వారికి కలిగిన పిల్లల్ని అబ్బాయి కానీ అమ్మాయి రానీ ఎటువంటి వివక్ష రూపకుండా సమానంగా పెంచి అబ్బాయిలతో పాటు అమ్మాయిలకు కూడా అన్ని విషయాలలో ప్రోత్సాహం అందించి వారిని ఉన్నత శిఖరాలకు చేర్చుటకి తల్లిదండ్రుల పాత్ర కీలకమైనది అని తెలియజేశారు. జెండర్ స్పెషలిస్ట్ కవిత మాట్లాడుతు సమాజం లో రోజురోజుకి కి పెరిగిపోతున్న ఈ లింగ వివక్షకు మహిళల పట్ల జరుగుతున్న ఆగాయిత్యాలకు చరమగీతం పాడల్సిన అవసరం ప్రతి ఒక్కరికీ ఉంది మహిళల పట్ల గౌరవంగా మెలుగుతూ వారికి సమానమైన



గౌరవం ఇచ్చి వారిని ప్రోత్సహిస్తే అద్భుతాలు సాధించగలరు అని తెలిపారు.పోస్టల్ డిపార్ట్మెంట్ భాస్కర్ బీపీఎం మాట్లాడుతు ప్రభుత్వం అందిస్తున్న ఇన్సూరెన్స్, సుకన్య సమృద్ధి యోజన లేబర్ కార్డు ప్రయోజనాల్ని ప్రతి ఒక్కరూ ప్రయోజనాలు పొందాలి అని తెలిపారు.ఈ కార్యక్రమం లో భరోసా సెంటర్ శారదా, మహిళ కానిస్టేబుల్ అపర్ణ మేడం, మండల కో ఆర్డినేటర్లు కృష్ణ, ఈశ్వప్ప, హెల్త్ వర్కర్స్ , లాలమ్మ, స్వాతి,శారదామ్మ, మొగులమ్మ,60 మంది జోగిని, ఒంటరి మహిళలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం పనుల్లో వేగం పెంచాలి

**:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూన్18: నారాయణపేట జిల్లాలో కొనసాగుతున్న ఉపాధి హామీ పథకం పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు.బుధవారం కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ తో కలిసి ఉపాధి హామీ పనులు, ఇందిరా మహిళ శక్తి భవన నిర్మాణం, ఇందిరమ ఇండ్లు, ఇందిరమ్మ భరోసా తదితర పనులపై అధికారులతో సమీక్షించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులపై జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకునేలా క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాకు ఇచ్చిన టార్గెట్ ప్రకారం వంద శాతం మొక్కలు నాటేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. స్వయం సహాయక సంఘాలకు ఇచ్చిన టార్గెట్ లను పూర్తి చేసేలా ఏ పీ ఎం లు పర్యవేక్షణ చేయాలన్నారు. మాట్లాడారు. పాఠశాలల్లో బ్లీచింగ్ పౌడర్ ను చల్లించి పరిసరాలు బాలసుబ్రంగా ఉండేలా చదర తీసుకోవాలన్నారు. గ్రామాలలో పంచాయతి కార్యదర్శిలు పారిశుద్యం పై ప్రత్యేక దృష్టి





పెట్టాలన్నారు. ఎంపీడీవోలు నిరంతరం పాఠశాలలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేయాలని, వంటకు పామాయిల్ వినియోగించకుండా చూడాలని, ఎల్పిజి గ్యాస్ కనెక్షన్ ద్వారానే మధ్యాహ్న భోజనం పండేలా ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత (చేతులు శుభ్రంగా కడగటం) పై ప్రత్యేక శ్రద్ధ తీసుకునేలా అవగాహన కల్పించాలని ఆమె సూచించారు.ఈ సమీక్షలో జెడ్పి సీఈవో శైలేష్ కుమార్,డి. ఎస్. పి. లింగయ్య, డిఆర్డిఓ మొగులప్ప, అన్ని మండలాల ఎంపీడీవోలు, ఏపీఓలు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రూల్స్ ను ప్రతి ఒక్కరూ పాటించాలి

**ట్రాఫిక్ ఎస్ ఐ బాలచంద్రుడు**

**-టూవీలర్ బైక్ మీద ముగ్గురు ప్రయాణించకూడదు**

**గద్వాల (ప్రజా జ్యోతి) జూన్ 18:**జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బుధవారం సాయంకాల సమయంలో వాహనదారుల సంరక్షణకై ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఎస్సై బాలచంద్రుడు తెలిపారు.అలాగే ఇన్సూరెన్స్, డ్రైవింగ్, లైసెన్స్ ,డ్రంకింగ్, డ్రైవింగ్, నంబర్ ప్లేట్లు, హెల్మెట్, వాహనం మీదా ముగ్గురు పోకూడదు, ఇద్దరు మాత్రమే వెళ్లాలి ఇవ్వని వాహనదారులు తప్పకుండ పాటించాలని తెలియపరిచారు.



## రైతుల ఖాతాలలో వానాకాలం పంట పెట్టుబడి నిధులు జమ

**రైతు భరోసాతో అన్నదాతకు ఆదరువు కల్పించిన ప్రభుత్వం**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూన్18 :** వ్యవసాయాన్ని పండుగలా మారుస్తూ, రైతులకు బాసటగా నిలవాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన నారాయణపేట జిల్లాలోని చిన్న, సన్నకారు రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తోందని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు.వానాకాలం - 2025 సీజన్ కు సంబందించి పంట పెట్టుబడి సాయం క్రింద జిల్లాలో 1,80,466 మంది రైతులకు రూ.259.81 కోట్ల నిధులు నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తోందని అన్నారు. రైతుల బ్యాంకు ఖాతా వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ఇప్పటికే రైతు భరోసా పోర్టల్ లో నమోదు చేశారని అన్నారు. ఈ వివరాలకు అనుగుణంగా బుధవారం సాయంత్రం వరకు జిల్లాలోని 1,24,449మంది రైతుల ఖాతాలలో రూ. 104.17 కోట్ల నిధులు ఇప్పటికే జమ అయ్యాయని జిల్లా వ్యవసాయ అధికారి వివరించారు. పెట్టుబడి సాయం ప్రారంభించిన మొదటి రోజైన ఈ నెల 16వ తేదీన రెండు ఎకరాల లోపు వ్యవసాయ భూమి కలిగిన జిల్లాలోని 94,354 మంది రైతుల ఖాతాలలో ఎకరాకు ఆరు వేల రూపాయల చొప్పున రూ. 59.10 కోట్ల పంట పెట్టుబడి సాయం నిధులను ప్రభుత్వం వారి ఖాతాలలో జమ చేసిందని తెలిపారు.ఈనెల 17-06-2025 తేదీన మూడు ఎకరాల లోపు వ్యవసాయ భూమి కలిగిన 30,095 మంది రైతుల ఖాతాల్లో 45.07 కోట్ల పంట పెట్టుబడి సాయం నిధులను ప్రభుత్వం రైతుల ఖాతాలలో జమ చేసింది. తాజాగా బుధవారం నాలుగు ఎకరాల వరకు సాగు భూమి ఉన్న 21,108 మంది రైతుల ఖాతాలలో రూ. 44.11 కోట్ల నిధులు జమ చేసిందని వివరించారు. మొదటి రెండు రోజులలోనే మొత్తంగా జిల్లాలో 145559 మంది రైతుల ఖాతాలలో రూ. 148.27 కోట్ల నిధులు జమ అయ్యాయని అన్నారు.5-6-2025 తేదీలోపు పట్టా పాస్ పుస్తకం పొందిన రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి దరఖాస్తులను 20-6-2025 తేదీలోపు సమర్పించాలని అన్నారు. వివిధ కారణాల చేత మూడు ఎకరాల లోపు 138 మంది రైతుల అకౌంట్లో నగదు జమ కాలేదు,అట్టి రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను కలిసి కొత్త అకౌంట్లను సమర్పించాలి అని అన్నారు.మిగతా రైతులకు కూడా ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు పంట పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం రైతు భరోసా నిధులను వారి వారి ఖాతాలలో జమ చేయనుందని తెలిపారు. పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించేందుకు రైతు భరోసా ఉపయుక్తంగా నిలుస్తుందని అన్నారు.కాగా,ఇచ్చిన హామీ మేరకు వానాకాలం సాగు ప్రారంభానికి ముందే ప్రభుత్వం రైతు భరోసా నిధులు అందించడం పట్ల రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.

## ట్రాఫిక్ రూల్స్ ప్రతి ఒక్కరు పాటించండి

**ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు**

**టూవీలర్ మీద ముగ్గురు ప్రయాణించకూడదు**



**గద్వాల (ప్రజా జ్యోతి) జూన్ 18:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బుధవారం సాయంకాల సమయంలో వాహనదారుల సంరక్షణకై ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఎస్సై బాలచంద్రుడు తెలిపారు. అలాగే ఇన్సూరెన్స్, డ్రైవింగ్, లైసెన్స్ , డ్రంకింగ్, డ్రైవింగ్, నంబర్ ప్లేట్లు, హెల్మెట్, వాహనం మీదా ముగ్గురు పోకూడదు, ఇద్దరు మాత్రమే వెళ్లాలి ఇవ్వని వాహనదారులు తప్పకుండ పాటించాలని తెలియపరిచారు.

# వానా కాలం సాగుకు సమాయత్తం అవుతున్న రైతులు

- రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ

??జిల్లాలో ఇప్పటి వరకు

1,68,600 మంది రైతుల ఖాతాల్లో 119 కోట్ల 29 లక్షల 21 వేల 95 రూ.లు రైతు భరోసా నిధులు జమ

??ప్రభుత్వం విడుదల చేసిన రైతు భరోసా నిధులతో ఆనందం



**మహబూబ్ నగర్ జూన్ 18 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )** రైతు సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న ప్రాధాన్యత మరోసారి రైతు భరోసా నిధుల విడుదలతో వెల్లడైంది. 2025 వానాకాలం సీజన్ లో సాగుకు సిద్ధమవుతున్న ఈ సమయంలో రైతులకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచేలా ప్రభుత్వం రైతు భరోసా నిధులను జమ చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిధుల ద్వారా విత్తనాలు, ఎరువులు, ఇతర సాగు అవసరాలకు సంబంధించి రైతులకు మద్దతు లభించనుండటంతో, చాలా మంది రైతులు ముందుగానే అవసరమైన వ్యవసాయ సామాగ్రిని సిద్ధం చేసుకుంటున్నారు. ఈ విధంగా సాగుకు ముందు పెట్టుబడి సాయం గా రైతులకు రైతు భరోసా నిధులు అందడం ఎంతో మేలు జరుగుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రైతు భరోసా నిధుల విడుదల ద్వారా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు కృతజ్ఞతలు తెలిపారు. సాగులో జాప్యం కాకుండా సకాలంలో సహాయం అందించడం అభినందనీయమని రైతులు పేర్కొన్నారు. రైతు అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం కొనసాగిస్తున్న చర్యలు భవిష్యత్తులో వ్యవసాయాన్ని మరింత స్థిరంగా, లాభదాయకంగా మార్చనున్నాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలో 2025 సంవత్సరం వానాకాలం సీజన్ కు గానూ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయడం సోమవారం నుంచి ప్రారంభించింది. ఎకరానికి సంవత్సరం కు 12 వేల రూ. ల చొప్పున వానాకాలం 2025 సీజన్ కు 6 వేల రూ ల చొప్పున రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుంది. జిల్లాలో ఇప్పటి వరకు జూన్ 18 వ తేదీ ఉదయం 10 గంటల వరకు 1,68,600 మంది రైతులకు 119 కోట్ల 29 లక్షల 21 వేల 95 రూపాయల నిధులు విజయవంతంగా జమయ్యాయని జిల్లా వ్యవసాయ అధికారి బి.వెంకటేష్ తెలిపారు. వానాకాలం 2025 రైతు భరోసా నిధుల పంపిణీపై మండలాల వారీగా వివరాలు జూన్ 18 ఉదయం 10 గంటల వరకు జిల్లాలో వానాకాలం - 2025కు సంబంధించిన రైతు భరోసా నిధుల పంపిణీ విజయవంతంగా కొనసాగుతోంది. మొత్తం 17 మండలాల నుంచి 2,54,059 మంది రైతులు ఈ పథకం ద్వారా లబ్ధిపొందేందుకు అర్హులుగా గుర్తించబడ్డారు. ఇందుకోసం 255 కోట్ల 48 లక్షల 92,446 రూపాయల నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడానికి చర్యలు తీసుకోగా, అందులో 184 కోట్ల 34 లక్షల 993 రూపాయలు ఖజానా ద్వారా పంపిణీకి సంబంధించి నమోదయ్యారు. కాగా ఇప్పటి వరకు 1,68,600 మంది రైతులకు 119, 29, 21,095 రూపాయల నిధులు విజయవంతంగా జమయ్యాయి. ఈ కార్యక్రమం రైతు సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు నిదర్శనమని, వ్యవసాయ అధికారులు మరియు బ్యాంకర్ల సమన్వయంతో ఈ పంపిణీ సమర్థవంతంగా కొనసాగుతోందని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. అడ్డాకుల మండలంలో 7470 మంది రైతులకు 5 కోట్ల 59 లక్షల 32,407 రూ.లు, భూత్పూర్ మండలంలో 11,459 మంది రైతులకు 8 కోట్ల 13 లక్షల 89,657 రూ.లు, సి.సి.కుంట మండలంలో 8234 మంది రైతులకు 6 కోట్ల 48 లక్షల 23,239 రూ.లు, దేవరకద్ర మండలంలో 12,175 మంది రైతులకు 8 కోట్ల 36 లక్షల 82,065 రూ.లు, కౌకుంట్ల మండలంలో 5276 మంది రైతులకు 4 కోట్ల 20 లక్షల 77,705 రూ.లు, మూసాపేట మండలంలో 5,877 మంది రైతులకు 4 కోట్ల 28,106 రూ.లు, బాలానగర్ మండలంలో 11,260 మంది రైతులకు 7 కోట్ల 50 లక్షల 7442 రూ.లు, జడ్చర్ల మండలంలో 14,585 మంది రైతులకు 10 కోట్ల 94 లక్షల 82,415 రూ.లు, మిడ్జిల్ మండలంలో 10,230 మంది రైతులకు 8 కోట్ల 83,862 రూ.లు, నవాబ్ పేట మండలంలో 14,498 మంది రైతులకు 10 కోట్ల ఒక లక్ష 15,984 రూ.లు, రాజాపూర్ మండలంలో 7114 మంది రైతులకు 4 కోట్ల 94 లక్షల 79,478 రూ.లు, గండీడ్ మండలంలో 9036 మంది రైతులకు 6 కోట్ల 41 లక్షల 29,558 రూ.లు, హన్వాడ మండలంలో 13, 928 మంది రైతులకు 9 కోట్ల ఒక లక్ష 1886 రూ.లు కోయిలకొండ మండలంలో 16,514 మంది రైతులకు 11 కోట్ల 56 లక్షల మంది రైతులకు ఒక కోటి 19 లక్షల 39,530 రూ.లు, మహబూబ్‌నగర్ రూరల్ మండలంలో మహమ్మదాబాద్ మండలంలో 7328 మంది రైతులకు 5 కోట్ల 42 లక్షల 61,661 రూ.లు రైతు భరోసా నిధులు వారి ఖాతాలలో జమ కావడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రారంభంలోనే పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం ఈ నగదును జిల్లాలను రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలుకు వాడుకొని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## రైతుల ఖాతాలకు వానాకాలం పంట పెట్టుబడి నిధులు జమ



గద్వాల జూన్18(ప్రజాజ్యోతి ప్రతినిధి): జిల్లాలో మూడు ఎకరాల వరకు భూమి కలిగిన 1,16,676 మంది రైతులకు పెట్టుబడి నిధుల వర్షం 101.81 కోట్లు ఖాతాల్లోకి విడుదల వ్యవసాయాన్ని పండుగలా మారుస్తూ, రైతులకు బాసటగా నిలవాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన జోగులాంబ జిల్లాలోని చిన్న,సన్నకారు రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తోందని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ ఒక ప్రకటన లో తెలిపారు.జోగులాంబ గద్వాల జిల్లాలో మొత్తము 198 రెవెన్యూ గ్రామాలను కలుపుకొని మొత్తం రైతులు 1,83,830 రైతులు ఉన్నారని తెలిపారు.రైతుల బ్యాంకు ఖాతా వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ఇప్పటికే రైతు భరోసా పోర్టల్ లో నమోదు చేశారని అన్నారు.ఈ వివరాలకు అనుగుణంగా బుధవారం సాయంత్రం వరకు జిల్లాలోని 13 మండలాల కు చెందిన రైతులకు మూడు ఎకరాల వరకు ఒక లక్ష 16 వేల 676 మంది రైతులకు గాను 101 కోట్ల 81 లక్షల రూపాయలు రైతుల ఖాతాలో జమ అయ్యాయని కలెక్టర్ వివరించారు.మిగతా రైతులకు కూడా ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు పంట పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం రైతు భరోసా నిధులను వారి వారి ఖాతాలలో జమ చేయనుందని తెలిపారు. పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించేందుకు రైతు భరోసా ఉపయుక్తంగా నిలుస్తుందని కలెక్టర్ అన్నారు. కాగా, ఇచ్చిన హామీ మేరకు వానాకాలం సాగు ప్రారంభానికి ముందే ప్రభుత్వం రైతు భరోసా నిధులు అందించడం పట్ల రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.

## కిడ్నీ రోగులు డయాలసిస్ సేవలు

వినియోగించుకోవాలి

మెడికల్ సూపర్డెంట్ డాక్టర్.రఘు



**నాగర్ కర్నూల్ : జూన్ 18(ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా ఆసుపత్రిలో ఉచిత డయాలసిస్ సేవలు అందుబాటులో ఉన్నాయని కిడ్న వ్యాధితో బాధ పడే వారు ఈ అవకాశన్ని వినియోగించు కోవాలని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ ఆర్.రఘు అన్నారు.ప్రభుత్వ సాధరణ ఆస్పత్రిలో అపెక్స్ కిడ్నీ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ వారు ఈ ప్రాంతంలోని 46 మంది రోగులకు డయాలసిస్ సేవలు అందిస్తున్నారని అన్నారు. ఉదయం 7 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు మూడు విడుతల లో డయాలసిస్ చేస్తున్నట్లు తెలిపారు. ఇంకా ఖాళీగా ఉన్న పదిమంది రోగులకు సేవలు అందించుటకు అవకాశం ఉందని హెపటైటిస్ సి-పాజిటివ్ ఉన్న రోగులు కూడా సంప్రదించవచ్చని అన్నారు.ఈ ప్రాంతం వారు డయాలసిస్ ఆరోగ్య సేవల కొరకు నేరుగా ప్రభుత్వ సాధారణ ఆస్పత్రిలో అన్ని రకాల రిపోర్టులు,ఆధార్ కార్డ్,రేషన్ కార్డ్ లేదా ఏదైనా గుర్తింపు కార్డులతో సంప్రదించాలని ఇతర వివరాలకు వినోద్ కుమార్ ఇంచార్జ్ 8185808145,హెల్ప్ డెస్క్ఇంచార్జ్ టి.యాదగిరి నెంబర్ లలో సంప్రదించాలన్నారు.

# అంగన్వాడి సెంటర్ లో చిన్నారులకు అక్షర అభ్యాసం ప్రారంభించిన లైఫ్ చేంజ్ ఫౌండేషన్ చైర్మెన్ పరశురాముడు



**గద్వాల (ప్రజా జ్యోతి) జూన్ 18:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో గంజిపేట కాలనిలో బుధవారం అంగన్వాడి సెంటర్లో చిన్నారులకు 30 పలకలు పంపిణీ చేశారు. అనంతరం అంగన్వాడీ టీచర్ తలిదండ్రుల సమక్షంలో అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా లైఫ్ చేంజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పరుశరాముడు మాట్లాడుతూ 3 సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించండి ప్రైవేట్ స్కూల్ కి దీటుగా అంగన్వాడీ స్కూల్ పనిచేస్తున్నాయి పిల్లలను ఇంటి దగ్గర చేసుకోండి అని తెలియజేశారు. పిల్లల చదువు విషయంలో నిరుపేద పిల్లలకు మా సంస్థ ప్రోత్సాహం కలిగిస్తుంది స్కూల్ నోట్ బుక్స్ బ్యాగ్స్ అందజేస్తాము అని తెలియజేశారు. అనంతరం అంగన్వాడీ టీచర్ పుష్ప గారు మాట్లాడుతూ మన అంగన్వాడి సెంటర్ శిశువులకు దేవాలయం లాంటిది అన్నారు. నూతన శిశువులను అంగన్వాడి సెంటర్కు అలవడి చేసుకునే బాధ్యత మాపై 100 ఉంటుందని అన్నారు. శిశువులకు ప్రతి సంవత్సరం అక్షర అభ్యాసం జరపాల్సిందే అన్నారు.చిన్న శిశువులను మూర్తిమత్వ భావాలు సృజనాత్మకత అలాగే ఆట పాటతో అలంకరించే విద్యా ప్రమాణాలతో పిల్లలకు నేర్పుతామని వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ శిశువులకు,బాలింతలకు, కిశోర బాలికలకు, ఈ కార్యక్రమంలో లైఫ్ చేంజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పురుషరాముడు మరియు అంగన్వాడీ టీచర్ చిన్నారులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మధుమేహం క్షయ వైద్య పరీక్షలు పూర్తి చేసి ప్రత్యేక యాప్ లో నమోదు చేయాలి

- వైద్య శాఖ అధికారుల సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, జూన్ 18 (ప్రజా జ్యోతి):** జిల్లాలోని మధుమేహం, క్షయ వ్యాధిగ్రస్తులను వైద్య పరీక్షలు పూర్తి చేసి వివరాలు ప్రత్యేక యాప్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వైద్య శాఖ అధికారులతో ఎన్.సి.డి., క్షయ వ్యాధి, గర్భిణుల ఏ ఎన్.సి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో మొదటి విడత 5 ప్రాథమిక కేంద్రాల పరిధిలో నిర్వహించిన మధుమేహం హెచ్.బి. 1 వైద్య పరీక్షలు ఎంతమందికి నిర్వహించారనీ, వారి వివరాలు, నివేదికలు ఆన్లైన్ యాప్ లో నమోదు ప్రక్రియ ఎంతవరకు వచ్చిందనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో మధుమేహం వ్యాధి లక్షణాలు గుర్తించిన 19,300 మంది అందరికీ హెచ్.బి 1 వైద్య పరీక్షలు నిర్వహించి వారి వివరాలు ఫోన్ నెంబర్ తో సహా ప్రత్యేక యాప్ లో పొందుపర్చాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలోని 594 మంది క్షయ వ్యాధిగ్రస్తుల వివరాలు సైతం యాప్ లో నమోదు చేయాలన్నారు. చాలా మంది గర్భిణులు ఏ ఎన్ .సి. చెకప్ లకు, వైద్య పరీక్షలకు ఎప్పుడు వెళ్లాలనే విషయాలు తెలియడం లేదని అదేవిధంగా చిన్న పిల్లలకు ఏ టీకా ఎప్పుడు ఎక్కడ తీసుకోవాలో తల్లులకు తెలియడం లేదన్నారు. గర్భిణీలు, 5



సంవత్సరాల లోపు పిల్లలకు ఏ టీకా ఎప్పుడూ వేయించాలనే వివరాలు పిల్లల తల్లులకు ప్రతినెల వారి మొబైల్ కు సంక్షిప్త సమాచారం వెళ్ళే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రోగ్రాం అధికారిని ఆదేశించారు. వారి పూర్తి వివరాలు ఎక్సెల్ షీట్ లో నమోదు చేయాలని సూచించారు. పాఠశాలలు ప్రారంభం అయ్యాయని, ఆర్.బి.ఎస్. కె ద్వారా పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని, అదేవిధంగా పాఠశాలల్లో ఉపాధ్యాయులు, వంట చేసే వారికి ఇతర పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. శ్రీనివాసులు, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. సాయినాథ్ రెడ్డి, డా. రామచంద్ర రావు, డా. పరిమళ, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయస్థానానికి శాశ్వత భవనం నిర్మాణానికి సత్వర చర్యలు తీసుకోవాలి

వైద్య చికిత్స కేంద్రం, కార్ షెడ్లు ఏర్పాటుకు నిధులు మంజూరు చేసినందుకు జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు

ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి యం.ఆర్. సునీత

**వనపర్తి ప్రతినిధి, జూన్ 18 (ప్రజా జ్యోతి):** వనపర్తి జిల్లాలో నూతన న్యాయస్థాన భవనం నిర్మాణానికి సత్వర చర్యలు తీసుకోవాలని వనపర్తి జిల్లా ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి యం.ఆర్. సునీత జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ను కోరారు. బుధవారం ఉదయం జిల్లా న్యాయస్థానం కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మూడు కార్ పార్కింగ్ షెడ్లు, రెండవ అదనపు కోర్టు హాల్, వైద్య చికిత్సా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, బార్ కౌన్సిల్ అధ్యక్షుడు డి. కిరణ్ కుమార్, ఇతర ప్రధాన న్యాయమూర్తులతో కలిసి జిల్లా సెషన్స్ జడ్జి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జిల్లా సెషన్స్ జడ్జి మాట్లాడుతూ న్యాయస్థానం ప్రాంగణంలో వైద్య చికిత్సా కేంద్రం ఉండటం చాలా అవసరమని, కోర్టుకు వచ్చే కక్షిదారులు, న్యాయవాదులు, ఇతర సిబ్బందికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. అడిగిన వెంటనే వైద్య చికిత్స కేంద్రం, కార్ షెడ్లు ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరు చేసినందుకు జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా జిల్లా న్యాయస్థానానికి నూతన శాశ్వత భవనం నిర్మాణానికి సత్వర చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. బార్ కౌన్సిల్ అధ్యక్ష బాధ్యతకు తీసుకొని న్యాయస్థానంలో అవసరమున్న ఒక్కొక్క సమస్యలను పరిష్కరిస్తున్నందుకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి. కిరణ్ కుమార్ వారి బృందానికి అభినందనలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ఆరోగ్యాన్ని సంరక్షించుకోడానికి ముందస్తు వైద్య పరీక్షలు ఎంతో అవసరం అవుతాయని, సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవడం వల్ల



రోగాల బారిన పడకుండా చేసుకోవచ్చన్నారు. హెచ్.బి 1, లిపిడ్ ప్రొఫైల్ వంటి వైద్య పరీక్షలు ముందస్తుగా చేయించుకోవడం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. న్యాయస్థానం ఆవరణలో వైద్య చికిత్సా కేంద్రం ఉండటం ఎంతో అవసరమని అదేవిధంగా న్యాయస్థానం ప్రాంగణంలో మౌలిక వసతుల కల్పనలు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇతర ఏ అవసరాలు ఉన్నా తప్పకుండా పరిష్కరిస్తామని తెలియజేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి కిరణ్ కుమార్ మాట్లాడుతూ కోర్టు ప్రాంగణంలో కార్ పార్కింగ్ షెడ్లు నిర్మించుకునేందుకు అడిగిన వెంటనే రూ. 5 లక్షలు మంజూరు చేయడం, వైద్య చికిత్సా కేంద్రం ఏర్పాటు చేసి మంచి సీనియర్ వైద్యులు, సిబ్బందిని నియమించినందుకు జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్ పార్కింగ్ ప్రాంతంలో సి.సి. రోడ్డు వేసుకునేందుకు మరో 5 లక్షలు మంజూరు చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ అథారిటీ సెల్ న్యాయమూర్తి రజనీ,ఇతర ప్రధాన న్యాయమూర్తులు కళార్చన, కవిత, శ్రీలత, బార్ కౌన్సిల్ సభ్యులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాల డొల్లతనం ప్రజలకు వివరించాలి

నమ్మకద్రోహులకు పార్టీలో స్థానం లేదు

స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలి

ఉమ్మడి పెబ్బేరు మండల ముఖ్య నాయకులకు దిశా నిర్దేశం చేసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, జూన్ 18 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత విధానాల పట్ల అప్రమత్తంగా ఉండి ప్రజలకు వివరించాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులను ఆదేశించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి సింగిరెడ్డి నివాసంలో బుధవారం పెబ్బేరు, శ్రీరంగాపూర్ మండలాల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత విధానాల పట్ల అప్రమత్తంగా ఉండి ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులను ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వ్యవహరించాల్సిన వ్యూహాత్మక విధానాలను వివరించారు. గ్రామ నాయకులను పలకరిస్తూ ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకోవాలను అనుసరించాల్సిన వ్యూహాలను తెలిపారు. గ్రామాల నాయకులను, కార్యకర్తలను ఎన్నికల కోసం కార్యోన్ముఖులను చేయాలని ఆదేశించారు. ఐకమత్యంగా ఉండి పార్టీ విజయానికి కృషిచేయాలని అన్నారు. ఈ సమావేశములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మండల అధ్యక్షులు వనం రాములు, వెంకటస్వామి, కర్రెస్వామి, రంగాపురం కృష్ణారెడ్డి, పెద్దింటి వెంకటేష్, దిలీప్ రెడ్డి, జగన్నాథం నాయుడు, పృథ్వీనాథ్, ఎం.రాజశేఖర్, మాధవ్ రెడ్డి, సత్యారెడ్డి, ఎల్లారెడ్డి, యాపర్ల ఆనంద్, వడ్డే ఈశ్వర్, గోవిందు నాయుడు, వడ్డే రమేష్, పరమేశ్ నాయి, చిట్యాల రాము, మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఈ నెల 26న అప్రెంటిస్ జాబ్ మేలా



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 18:** ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఈ నెల 26 వ తేదీన అప్రెంటిస్ జాబ్ మేళ నిర్వహించనున్నట్లు ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవేణి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని ముఖ్య అతిథిగా ఆహ్వానిస్తూ ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవేణి. నర్సింహులు. వారి సిబ్బంది ఆహ్వానిస్తున్నట్లు వారు తెలిపారు. గత మూడు సంవత్సరాలుగా ఒకేషనల్ కోర్సుల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఈ అప్రెంటిస్ జాబ్ మేలా నిర్వహిస్తున్నట్లు వారు అన్నారు. ఉమ్మడి జిల్లాలోని అభ్యర్థులకు ఈ అప్రెంటిస్ జాబ్ మేళ లో పాల్గొనేందుకు అవకాశం ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్. మారేపల్లి సురేందర్ రెడ్డి. కళాశాల సిబ్బంది కొండయ్య. హెచ్ శ్రీనివాస్. ఇస్మాయిల్. శంకర్. రమేష్. తదితరులు పాల్గొన్నారు.

# ప్రవేట్ నుండి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేరటం అనేది ఉపాధ్యాయుల గొప్ప విజయం





- విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులను అందజేత
- ఉపాధ్యాయులను అభినందిందించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, జూన్ 18 (ప్రజా జ్యోతి):** ఒప్రైవేట్ పాఠశాలల నుండి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోడానికి చేరటం అనేది ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల గొప్ప విజయమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అభినందించారు. బుధవారం వనపర్తిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, వల్లభ్ నగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులను జిల్లా కలెక్టర్ తన చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలల్లో బడిబాట కార్యక్రమం నిర్వహించిన వివరాలు, కొత్తగా పాఠశాలలో ప్రవేశం పొందిన వివరాలను ప్రధానోపాధ్యాయుని అడిగి తెలుసుకున్నారు. గోపాల్ పేట మండలం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న భాస్కర్ నాయక్ తన కుమారుణ్ణి ప్రైవేట్ పాఠశాల నుండి తీసి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రవేశం కల్పించారని అదేవిధంగా ఇతర ప్రైవేట్ పాఠశాలల నుండి విద్యార్థులు తమ పాఠశాలల్లో ప్రవేశం తీసుకుంటున్నారని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కలెక్టర్ తాము చదువులు చెప్పే ప్రభుత్వ పాఠశాలల పై నమ్మకం ఉంచి తన అబ్బాయిని ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశం కల్పించిన గోపాల్ పేట ఉపాధ్యాయుడు భాస్కర్ నాయక్ ను అభినందించారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు మారే విధంగా నమ్మకాన్ని పెంచుతున్న ప్రభుత్వ ఉపాధ్యాయులకు అభినందించారు. తల్లిదండ్రులు, విద్యార్థుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థులకు ప్రణాళికబద్ధంగా నాణ్యమైన విద్యను అందించి ప్రయోజకులను చేయాలని సూచించారు. అనంతరం జిల్లా గ్రంథాలయంలో జరుగుచున్న మౌలిక వసతుల మరమ్మతు పనులు, లైబ్రరీలో చదువుకుంటున్న విద్యార్థులను కలెక్టర్ గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ తో కలిసి పరిశీలించారు. జిల్లా విద్యా శాఖ అధికారి మొహమ్మద్ అబ్దుల్ ఘని, సి.యం. ఒ యుగంధర్, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమ్మెను కార్మికులు జయప్రదం చేయండి..




**దేవరకద్ర జూన్ 18 ప్రజా జ్యోతి** జాతీయ కార్మిక సంఘాల నాయకత్వత వచ్చేనెల జూలై 9న జరిగే సమ్మెను కార్మిక సంఘాల నాయకులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని యు సి ఐ జిల్లా అధ్యక్షులు దేవదానం కోరారు. ఆయన బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కనీస వేతనం 26,000 ఇవ్వాలని పి ఎఫ్ ఎస్ ఐ అమలు చేయాలని పని భద్రత కల్పించాలని గ్రాటిటి అమలు చేయాలని ఎనిమిది గంటల పరిధిలోని అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని దాదాపు 21 డిమాండ్లతో జరిగే సేవలను జయప్రదంచాలని కోరుతూ టి యు సి ఐ రాష్ట్ర సహకార కార్యదర్శి సి వెంకటేశు జిల్లా కార్యదర్శి సాంబశివుడు సిఐటియు జిల్లా కార్యదర్శి కురుమూర్తి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సురేష్ టి ఎన్ టి యు సి రాములు. పాల్గొన్నారు.

## ఉచిత సహకార ఉపకరణాల కోసం దరఖాస్తు చేయాలి

**మహబూబ్ నగర్ జూన్ 18 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )** తెలంగాణ ప్రభుత్వం దివ్యంగుల, వయోవృద్ధులు మరియు ట్రాన్స్ జెండర్స్ వ్యక్తుల సాధికారత శాఖ, తెలంగాణ వికలాంగుల సహకార సంస్థ ద్వారా రాష్ట్రంలోని వివిధ వర్గాల వికలాంగులకు ఉచితంగా సహాయ ఉపకరణాలు 2024-25 దరఖాస్తు తేదీని 18.06.2025 నుండి 27/06/2025 వరకు పొడిగించబడినది. కావున దరఖాస్తుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోగలరని శ్రీమతి ఎస్. జరీనా బేగం, జిల్లా సంక్షేమ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్ లైన్ పోర్టల్

## 12 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టివేత

: దామరగిద్ద ఎస్సై రాజు.

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి



**జూన్18:** నారాయణపేట జిల్లా దామరగిద్ద ఎస్సై రాజులి సమాచారం మేరకు మండలములోని నర్సాపూర్ గ్రామనికి చెందిన అనిల్ తండ్రి మొగులయ్య అనే వ్యక్తి చుట్టుపక్కల గ్రామాల నుండి పిడిఎస్ రైస్ సేకరించి బొలెరో వాహనంలో గుర్మిట్కల్ కు తీసుకు వెళ్తుంటే లోకుర్తి గ్రామ శివారులో టాస్ఫోర్స్, దామరగిద్ద పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి 12 క్వింటాళ్ల పిడిఎస్ రైసు పట్టుకుని పోలీస్ స్టేషన్ కి తరలించి డిటి ఆనందం గారి పంచనామా అనంతరం అనిల్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ గారు తెలిపారు. దామరగిద్ద పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా పిడిఎస్ రైస్ నిల్వ ఉంచిన అమ్మిన, రవాణా చేసిన అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎసై హెచ్చరించారు.

## విద్యార్థులకు నోటుబుక్కులు బ్యాగులు పంపిణీ



**దేవరకద్ర జూన్ 18 ప్రజా జ్యోతి** గూంజ్ స్వచ్ఛంద సంస్థతెలంగాణ ప్రెసిడెంట్ వరదాసు సహకారంతో దేవరకద్ర మండల పరిధిలోని గద్దెగూడం గ్రామంలో బుధవారం ప్రభుత్వ పాఠశాల లో ఉప్పుగంటి దేవేందర్ సమక్షంలో నోట్ బుక్ లు మరియు బ్యాగ్ లు ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో గూంజ్ సంస్థ జిల్లా అధ్యక్షులు దేవేందర్, మరియు శ్రవణ్, రాజు, శివ, అరుణ్ పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు



ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ ఎమ్మెల్యే డాక్టర్. రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్:జూన్ 18 ప్రజా జ్యోతి** తాడూరు మండల కేంద్రం, బిజినపల్లి మండల పరిధిలోని ఎర్ర కుంట తాండా, లట్టు పల్లి, చిన్న పీరు తాండా, బిజినపల్లి తండా, బోయాపూర్,డాకు తాండా, రావుల చెరువు తాండాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, వినోద్, తిరుపతి గౌడ్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వ్యహరించిన అధికారులపై వేటు




**గద్వాల జూన్18(ప్రజాజ్యోతి ప్రతినిధి):**జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామ సమీపంలో ఇథానల్ కంపిని రద్దు చేయాలంటూ కంపినిపై రైతులు దాడి చేసిన ఘటనలో 14 రోజుల పాటు రిమాండ్ లో ఉండగా నేడు రిమాండ్ పూర్తి కాగా అలంపూర్ కోర్టుకు హాజరు పరిచే సమయంలో రైతులకు సంకెళ్లు వేసి తీసుకువచ్చిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాని ముగ్గురు అధికారులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసారు.రాజోలి పోలీస్ స్టేషన్ కు సంబంధించిన కేసులోని వ్యక్తులను పోలీస్ అధికారులు మహబూబ్ నగర్ జైలు నుండి ఆలంపూర్ కోర్టు కు తీసుకవచ్చే క్రమంలో పోలీస్ ఉన్నతాధికారుల సూచనలు పాటించకుండా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఘటనలో ఒక ఆర్.ఎస్.ఐ,ఇద్దరు ఏ ఆర్ ఎస్ ఐ లను సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్పీ టి శ్రీనివాసులు ఉత్తర్వులు జారీ చెయ్యడం జరిగిందన్నారు.

# భూ సమస్యలు పరిష్కరించేందుకు భూ భారతి





రెవెన్యూ సదస్సులు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్ జూన్ 18 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. జూన్ 20 వరకు నిర్వహించే రెవెన్యూ సదస్సుల్లో గ్రామాలకు రెవిన్యూ అధికారులు వస్తారని పెండింగ్ లో ఉన్న భూ సమస్యలు పరిష్కరించేందుకు అన్ని ఆధారాలతో రెవిన్యూ సదస్సులలో రైతులు ధరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. బుధవారం నవాబ్ పేట మండలం కొల్లూరు గ్రామం లో, దేవరకద్ర మండల కేంద్రం లో జరుగుతున్న రెవిన్యూ సదస్సులల కలెక్టర్ విజయేందిర బోయిద పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగా ప్రవేశ పెట్టిన భూ భారతి చట్టం రైతులకి ఎంతగానో మేలు జరుగుతుందని, రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రెవెన్యూ సదస్సులలో రైతుల నుండి భూ సమస్యల పై వచ్చిన దరఖాస్తులు క్షేత్ర స్థాయిలో విచారించి నిర్దేశిత గడువు లోగా పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పాఠశాల తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కేంద్రం లో రైతు సదస్సు లో పాల్గొన్న అనంతరం సమీపం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడారు. మధ్యాహ్న భోజనం చేశారా? ఈరోజు ఏమి పెట్టారు? గుడ్డు పెట్టారా? భోజనం ఎలా ఉంది అని కలెక్టర్ విద్యార్థులను అడిగారు భోజనం బాగుంది గుడ్డు కూడా పెట్టారు అని విద్యార్థులు కలెక్టర్ కు తెలిపారు. పుస్తకాలు వచ్చాయా అని విద్యార్థులను అడిగారు వచ్చాయి మేడం అని విద్యార్థులు చెప్పారు. పాఠ్య పుస్తకాలు తీసుకురమ్మని చెప్పి 4 వ తరగతి విద్యార్థినిలచే తెలుగు, ఇంగ్లీష్ పాఠ్యాంశాలు చదివించి పఠనా నైపుణ్యాలు పరీక్షించారు. పాఠశాలలు ప్రారంభం కాగానే మూడు వారాల పాటు సంసిద్ధత లో బాగంగా విద్యార్థులకు చదవడం, రాయడం, ప్రాథమిక గణిత భావనలు బోధించాలని సూచించారు. ప్రతి విద్యార్థి లో ఉన్న నైపుణ్యాలు వెలికి తీయాలని అన్నారు. ప్రైమరీ తరగతి నుండి విద్యార్థులు బాగా చదివేలా శ్రద్ధ వహించాలని అన్నారు. యూనిఫాంలు వచ్చాయా అని అడిగారు. ఈ రోజు యూనిఫాం చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో తహశీల్దార్ లు, రెవెన్యూ అధికారులు, మండల అధికారులు పాల్గొన్నారు.

# ఇథనాల్ బాధిత రైతులకు బేడీలతో అల్లంపూర్ కోర్టుకు హాజరు పరచడం సిగ్గుచేటు.

**- ప్రజా సంఘాల నాయకులు**

**జూన్ 18 గద్వాల ( ప్రజా జ్యోతి)**దజోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్ద దన్వాడ గ్రామంలో నిర్మిస్తున్న ఇత్తనాలు ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ఈనెల నాలుగవ తేదీన ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన చేసిన విషయము లో అరెస్టు చేయబడిన 12 మంది రైతులను 14 రోజుల రిమాండ్ తర్వాత ఈరోజు అల్లంపూర్ రెండవ క్లాసు మెజిస్ట్రేట్ ముందర హాజరు పరిచారు హాజరు పరిచే ముందు రైతులను బేడీలు వేసి హాజరు పరచడం కలకలం రేగింది ఈ ఈ దారుణాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రజాసంఘాల నాయకులు అఖిలపక్ష కమిటీ నాయకులు ఈరోజు గద్వాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు రైతులకు గతంలో లగచర్లలో బేడీలు వేసిన విషయాన్ని హైకోర్టు తీవ్రంగా మందలించింది అయినా పోలీసుల తీరు మారకపోవడం దారుణం తీవ్రమైన నేరాలు చేసిన వారికి వేసిన విధంగా బేడీలు వేయడం క్రితం అఖిలపక్ష కమిటీ నాయకులను అరెస్టు చేసి అడ్డుకున్నారు. ఈరోజు రాష్ట్ర పౌర హక్కుల సంఘం నేతలు బాధిత గ్రామాలను సందర్శించడానికి వెళుతున్న సందర్భంగా వారిని ఎర్రవల్లిలో అరెస్టు చేసి ఇటిక్యాల పోలీస్ స్టేషన్లో ఉంచడం జరిగింది జోగులాంబ గద్వాల జిల్లాలో ఆందోళన చెందుతున్న బాధిత గ్రామాల్ని ఎవరు సందర్శించకుండగా నిరోధించడం అప్రజాస్వామికం ఈరకంగా పోలీసులు బాధిత గ్రామాల వైపు ఏ పార్టీ ఏ సంఘం ఎవరు పోకుండా చూడటంలోని ఆంతర్యం ఏమిటో అర్థం కాదు అంటే ప్రజా వ్యతిరేకంగా నిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీని నిర్మించడానికి మళ్లీ



పూనుకుంటే ఎవరు ఎదురు చెప్పరాదనే ఉద్దేశంతో భయభ్రాంతులకు గురి చేయడం ద్వారా ఇత్తనాలు యాజమాన్యానికి వత్తాసు పలుకుతున్నారు. ఈరోజు పోలీసులు ప్రభుత్వ యంత్రాంగము ఎవరి వైపు ఉంది ఎవరి వైపు నుండి ఈ రకమైన నిర్బంధాన్ని కొనసాగిస్తుందో ప్రజలకు తెలపాలి జోగులాంబ గద్వాల జిల్లాలో పోలీసు రాజ్యం నడుస్తున్నదా అనే తీరుగా ఉంది కాంగ్రెస్ బాధిత రైతులకు బేడీలు వేయటానికి ఖండిస్తూ మరోసారి ఈ రకమైన ఉదంతాలకు చోటు లేకుండా ప్రజాస్వామికంగా వ్యవహరించాలని ఆ దిశగా ప్రభుత్వము నడుచుకోవాలని జోగులాంబ గద్వాల జిల్లా అఖిలపక్ష కమిటీ ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు ఇకనైనా ఇటువంటి పద్ధతులను మానుకోవాలని సూచిస్తున్నారు. ఈ సమావేశంలో నాగర్ దొడ్డి వెంకటరాములు ,మోహన్ రావు శంకర్ ప్రభాకర్, ఆంజనేయులు ,గోపాల్ యాదవ్, సిపిఎం ఉప్పేర్ నరసింహా, బహుజన రాజ్యసమితి నాయకులు వాల్మీకి ,వినోద్ కుమార్, టవర్ మబ్బుల్, ,మహేష్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## ఈ నెల 26న అప్రెంటిస్ జాబ్ మేలా



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 18:** ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఈ నెల 26 వ తేదీన అప్రెంటిస్ జాబ్ మేళ నిర్వహించనున్నట్లు ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవేణి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని ముఖ్య అతిథిగా ఆహ్వానిస్తూ ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవేణి. నర్సింహులు. వారి సిబ్బంది ఆహ్వానిస్తున్నట్లు వారు తెలిపారు. గత మూడు సంవత్సరాలుగా ఒకేషనల్ కోర్సుల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఈ అప్రెంటిస్ జాబ్ మేలా నిర్వహిస్తున్నట్లు వారు అన్నారు. ఉమ్మడి జిల్లాలోని అభ్యర్థులకు ఈ అప్రెంటిస్ జాబ్ మేళ లో పాల్గొనేందుకు అవకాశం ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్. మారేపల్లి సురేందర్ రెడ్డి. కళాశాల సిబ్బంది కొండయ్య. హెచ్ శ్రీనివాస్. ఇస్మాయిల్. శంకర్. రమేష్. తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్ లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు నేడు లక్కిడిప్ ద్వారా ఎంపిక

**గద్వాల జూన్ 18(ప్రజాజ్యోతి ప్రతినిధి):** 2025-26 విద్యా సంవత్సరంనకు గాను బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ నందు సీట్ల కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులను లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేయనున్నట్లు షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. 1వ, తరగతి(నాన్ రెసిడెన్షియల్)నందు 57 సీట్లు మరియు 5వ,తరగతి (రెసిడెన్షియల్)నందు 59 సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. ఈ సీట్ల నిమిత్తం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ఎంపిక కొరకు ఈ నెల 20వ తేదీన మధ్యాహ్నం 3:00 గం.కలెక్టర్ కార్యాలయ సమావేశ కార్యక్రమం నిర్వహించబడుతుంది. కావున దరఖాస్తు చేసిన అభ్యర్థులు తప్పనిసరిగా డిప్ ప్రక్రియలో పాల్గొనగలరని ఈ ప్రకటన ద్వారా తెలియజేశారు.

## తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలలో చేరికకు జిల్లా స్థాయికి ఎంపిక



**మల్దకల్ జూన్ 18(ప్రజాజ్యోతి ప్రతినిధి):** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ నందు గురువారం తెలంగాణ ప్రభుత్వ క్రీడ పాఠశాలలో ఎంపికలలో భాగంగా మల్దకల్ మండల స్థాయి నుంచి 9 మంది విద్యార్థినీ విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను మండల విద్యాధికారి జి సురేష్ గారు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జి సురేష్,జోగులాంబ గద్వాల జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ జితేందర్,ఫిజికల్ డైరెక్టర్లు రజనీకాంత్,రత్నమాల,సుహాసిని, ఆనంద్,ఫుట్బాల్ కోచ్ విజయ్,ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి,లక్ష్మి, లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ లబ్దిదారులతో గ్రౌండింగ్ ప్రక్రియ పూర్తి చేయించాలి

- పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలి
- అధికారులతో సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, జూన్ 18 (ప్రజా జ్యోతి):** జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు అయిన లబ్దిదారులతో గ్రౌండింగ్ ప్రక్రియ పూర్తి చేయించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలోని ఎంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీఓ లు, పంచాయతీ సెక్రటరీలతో విడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇందిరమ్మ ఇళ్లు, పారిశుధ్యం, ఉపాధి హామీ పై సమీక్ష నిర్వహించారు. వనపర్తి జిల్లాలో కొల్లాపూర్ నియోజకవర్గంలోని మూడు మండలాలు తప్ప అన్ని మున్సిపాలిటీలు, మండలాలలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులను గుర్తించి నిర్మాణ మంజూరు పత్రాలు సైతం జారీ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మొత్తం 6700 ఇందిరమ్మ ఇళ్లకు గాను ఇప్పటివరకు కేవలం 594 మాత్రమే గ్రౌండింగ్ అయ్యాయని తెలిపారు. గ్రౌండింగ్ లో చాలా వెనకబడిపోయామని తెలిపారు. రేపు ఆయా మున్సిపాలిటీలు, మండలాలు, గ్రామ పంచాయతుల్లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పొందిన లబ్దిదారులతో సమావేశాలు నిర్వహించాలని, సమావేశంలో ఇల్లు గ్రౌండింగ్ చేసేందుకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. 400 - 600 చదరపు ఫీట్లలో మాత్రమే ఇల్లు నిర్మించుకోవాలని, వెంటనే ముగ్గులు పోసి జియో ట్యాగింగ్ ఫోటోలు అప్లోడ్ చేయాలని ఆదేశించారు. అవసరమైతే లబ్దిదారులను మండలములోని మోడల్ ఇందిరమ్మ ఇళ్లను చూపించాలని సూచించారు. ఇల్లు పూర్తి చేసేందుకు దశల వారీగా రూ. 5 లక్షలు ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు. ఇంటి నిర్మాణానికి ఉచితంగా ఇసుక ఇవ్వడం జరుగుతుందని కేవలం ఇసుక రవాణ ఛార్జీలు చెల్లిస్తే సరిపోతుందన్నారు. రేపటి నుండి రోజువారీగా గ్రౌండింగ్ రిపోర్ట్ పంపించాలని ఆదేశించారు. పారిశుధ్యం గ్రామాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజలకు అవగాహన కల్పించేందుకు గోడ పత్రిక ఇంటింటికి ఇవ్వాలని సూచించారు. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, నిలువనీరు లేకుండా చూసుకోవాలన్నారు. నిలువనీరు కుంటలు ఉంటే ఆయిల్ బాల్, గాంబియా చేపలు వదలాలని సూచించారు. హోటల్లో పనిచేసే వంటమనుషులకు జ్వరం పరీక్షలు చేయించాలన్నారు. హరిత వనోత్సవం గ్రామాల్లో మొక్కలు ఎక్కడెక్కడ నాటనున్నారో ఒక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. వచ్చే 15 రోజుల్లో గుంతలు పూర్తి చేసి మొక్కలు నేయడం ప్రారంభించాలన్నారు. లక్ష్యం మేరకు మొక్కలు నాటడం పూర్తి చేయాలన్నారు. గ్రామ రోడ్డుకు ఇరువైపుల ఎవెన్యూ ప్లాంటేషన్ చేయించాలన్నారు. నాటిన మొక్కలు బతికేవిధంగా చూడాలని, మొక్కలు నాటక ముందు నాటిన తర్వాత ఫోటోలు తీసుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి యోజన ఈ రెండు స్కీమ్ లు చాలా తక్కువ ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందని, గ్రామంలోని అధికారులు, పారిశుధ్య కార్మికులు, ఇతర సిబ్బంది, ప్రజలందరికీ బీమా చేయించాలని ఆదేశించారు. బ్యాంక్ కరస్పాండెంట్ లు షెడ్యూల్ ప్రకారం గ్రామాల్లోకి వస్తారని, గ్రామంలో ముందురోజు టామ్ టామ్ చేయించి బీమా చేయించాలని ఆదేశించారు. ప్రతి సంవత్సరం జూన్ లో రెన్యువల్ చేయించాలన్నారు. అంగన్వాడి భవనం మంజూరు అయిన గ్రామాల్లో భవనం నిర్మాణానికి స్థలం గుర్తించి అప్పగించాలని ఆదేశించారు. ఉపాధి హామీ ద్వారా 12 లక్షల వ్యయంతో అంగన్వాడి భవనం నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, పి.డి. డీఆర్డీఓ ఉమాదేవి, పంచాయతీరాజ్ కార్యనిర్వహక ఇంజనీరు మల్లయ్య, డి.పి. ఒ రఘునాథ్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఎల్డియం శివకుమార్, అసిస్టెంట్ ఎల్ డి.యం సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలు అహ్లాదకరంగా,ఆకర్షణీయంగా నడపాలి





:జిల్లా సంక్షేమ అధికారి సునంద

**మల్దకల్ జూన్18(ప్రజాజ్యోతి ప్రతినిధి):** మల్దకల్ ప్రాజెక్ట్ స్థాయి సమావేశం లో జిల్లా సంక్షేమ అధికారి సునంద హాజరు కావడం జరిగింది.ఈ సమావేశంలో డి డబ్ల్యూ మాట్లాడుతూ,ప్రతి అంగన్వాడి కేంద్రము ఉ.9 గం.ల నుంచి సా.4:00 గం.ల వరకు నిర్వహించాలి.అంగన్వాడీ టీచర్లు,హెల్పర్లు,పిల్లలు హాజరుగా ఉండాలి.సమయపాలన పాటించాలి.పూర్వ ప్రాథమిక విద్య కార్యక్రమాలు సిలబస్ ప్రకారం నిర్వహించాలి.పిల్లల్లో ప్రీస్కూల్ కార్యక్రమాలను మెరుగ్గా కృత్యాల ద్వారా నిర్వహిస్తూ వారిలో సమగ్ర అభివృద్ధి కి ప్రేరేపించాలి.పిల్లల్లో మెదడు అభివృద్ధి 80 ఐదు సంవత్సరాలలోపు పూర్తవుతుంది.ఈ సమయంలో అంగన్వాడి టీచర్లందరూ అంగన్వాడి కేంద్రాల ద్వారా సమగ్రమైన విద్యను అందిస్తూ వారిని వారి అభివృద్ధికి తోడ్పడాలి. అన్ని అంగన్వాడీ కేంద్రాలలో లోపు పోషణ గల పిల్లలను వారం రోజుల్లో సరైన ప్రమాణాల ద్వారా పిల్లలను గుర్తించి రిపోర్ట్ ని ఇవ్వాలి.అంగన్వాడీ టీచర్లందరూ స్థానికంగా ఉండి గ్రామంలోని పిల్లల,మహిళల, వయోవృద్ధుల దివ్యాంగుల, కిశోర బాలికల,వివరాలన్నీ ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారికి సంబంధించిన హెల్ప్ లైన్ నెంబర్ ల గురించి, వారికి గల అవకాశాల, ప్రభుత్వ సహకారాల గురించి ,గ్రామంలో ప్రజలకి అవగాహన కల్పించాలి.అంగన్వాడి కేంద్రాలలో మెనూ పాటించాలి.అంగన్వాడి కేంద్రాలను లోపల, బయట పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. అంగన్వాడి టీచర్లు రోజు వారి కార్యక్రమాలను మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్లో ఎప్పటికప్పుడు తప్పులు లేకుండా నమోదు చేయాలి.అంగన్వాడి కేంద్రాలన్నీ నూతన విద్య సంవత్సరంలో భాగంగా పూర్వ ప్రాథమిక విద్యా నిలయాలుగా,ఆహ్లాదకరంగా ప్రీస్కూల్ మెటీరియల్ తో అమర్చుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో మేడం సునంద,సిడిపిఓ హేమలత,జిల్లా బ్లాక్ కోఆర్డినేటర్ కళ్యాణ్ రెడ్డి,ఐసిడిఎస్ సూపర్వైజర్లు నాగరాణి,వాసంతి,సంధ్యారాణి, తెల్లమ్మ ప్రాజెక్టు బ్లాక్ కోఆర్డినేటర్ శశికళ మూడు గట్టు,మల్దకల్ ,ఐజ మండలాల అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఎస్సీస్టడీ సర్కిల్ బంజారా హిల్స్ నందు సివిల్స్ అభ్యర్థులకు ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**మహబూబ్ నగర్ జూన్ 18 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )** తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్, బంజారా హిల్స్, హైదరాబాద్ నందు 2025 26 సంవత్సరానికి నిర్వహించే సివిల్స్ ప్రిలిమ్స్ మరియు మెయిన్స్ ఉచిత శిక్షణకు, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నందు గల ఎస్సీ ఎస్టీ బీసీ మరియు మైనారిటీ అభ్యర్థులు వెబ్ సైటునందు తేది: 18.06.2025 నుండి తేది: 07.07.2025 లోపు ఆన్ లైన్ దరఖాస్తులను చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు డి. సునీత మరియు జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్డైరెక్టర్ కాడం శ్రీనివాస్ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ శిక్షణకు రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల నుండి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు రాత పరీక్ష జనరల్/ ప్రొఫెషనల్ డిగ్రీ నందు ఉత్తీర్ణులై, వారి తల్లి తండ్రుల వార్షిక ఆదాయం 3.00 లక్షలకు మించరాదని మరియు ఎటువంటి ఉద్యోగం చేయకూడని వారు అర్హులని తెలిపారు. ప్రవేశ పరీక్ష హైదరాబాద్ మరియు ఎంపిక చేయబడిన ఇతర సెంటర్ల నందు తేది: 13.07.2025 న ఉంటుందని, ఆ పరీక్ష లో అభ్యర్థులకు వచ్చిన మార్కుల మెరిట్ ఆధారంగా రూల్ ఆఫ్ రిజర్వేషన్ పద్ధతి లో ఎస్సీ లకు 75, ఎస్టీ లకు 10 మరియు బిసి లకు 15 ప్రకారంగా ఎంపిక చేస్తారని, మొత్తంగా అమ్మాయిలకు 33.33 సీట్లు రిజర్వ్ అయి ఉంటాయని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు ఎస్సీ స్టడీ సర్కిల్, బంజారా హిల్స్ నందు 10 నెలల పాటు రెసిడెన్షియల్ పద్ధతి లో సివిల్స్ శిక్షణ ఉంటుందని తెలిపారు. పూర్తి వివరాలకు వెబ్సైటు నందు నోటిఫికేషన్ ను చూడగలరు. ఏదేని ఇతర వివరాలకు

## పోలీసులు విధుల పట్ల నిర్లక్ష్యం వహించడంతో ముగ్గురిని సస్పెండ్ చేసిన ఎస్పీ టి.శ్రీనివాస్ రావు

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 18:** పోలీస్ ఉన్నతాధికారుల సూచనలు పాటించకుండా విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ముగ్గురు అధికారులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన గద్వాల జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు రాజోలి పోలీస్ స్టేషన్ కు సంబంధించిన కేసులోని వ్యక్తులను పోలీస్ అధికారులు మహబూబ్ నగర్ జైలు నుండి అలంపూర్ కోర్టుకు తీసుకవచ్చే క్రమంలో పోలీస్ పాటించకుండా విధుల పట్ల అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఘటనలో ఒక ఆర్ఎస్ఐ ఇద్దరు ఏఆర్ఎస్ ఐ లను సస్పెండ్ చేసినట్లు జిల్లా ఎస్పీ టి, శ్రీనివాసరావు తెలిపారు.

## సీఎం ఇలకలో పల్లె పల్లెకు రోడ్ పనులకు శంకుస్థాపన.



**గుండుమాల్:** ప్రతినిధి జూన్18 ప్రజాజ్యోతి గుండుమాల్ మండలంలో కొత్తపల్లి మెయిన్ రోడ్డు నుండి కొమ్మూరు వరకు రోడ్డు వేయుటకు శంకుస్థాపన చేశారు .ఈ కార్యక్రమంలో గుండుమాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎస్. విక్రమ్ రెడ్డి ఎక్స్ ఎంపీపీ మధుకర్ రావు జీపీటీసీ ప్రకాష్ రెడ్డి గ్రామ అధ్యక్షుడు టి.సుధాకర్ రెడ్డి తండా ప్రజలు పాలుగొన్నారు.